నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 8 జనవరి 2024 : పేజీలు 12

## అధికార పార్టీపై రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకత

**-తండోపతండాలు టిడిపిలో చేరేందుకు సిద్ధం - మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**

**- గండి దేవస్థానం మాజీ చైర్మన్ రావడం శుభపరిణామం - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**



**వేంపల్లె మేజర్ న్యూస్:** సిఎం జగన్ పాలన పట్ల వ్యతిరేకతతో తండోపతండాలుగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ప్రజలు సిద్ధం ఉన్నారని టిడిపి పులివెందుల ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో కన్వీనర్ ఎస్.రామ మునిరెడ్డి ఆధ్వర్యంలో గండి దేవస్థానం మాజీ చైర్మన్ రమణతో పాటు మరికొన్ని కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వారిని మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ఛైర్మన్ రమణతో పాటు మరికొన్ని కుటుంబాలు టిడిపిలోకి చేరడం శుభపరిణామన్నారు. అలాగే అభివృద్ధి పేరుతో ఎక్కడబడితే అక్కడ గుంతలు తోగిపెట్టారని, రోడ్లు దారుణంగా తయారయ్యారన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.

మిగతా 2లో

## అరాచకాలు, అవినీతి, కబ్జాలు తెలిసే నిన్ను దూరం పెట్టారు

# పెద్ద బాబు నోరు అదుపులో పెట్టుకో..



**సిద్దవటం మేజర్ న్యూస్:** నువ్వు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే రకం నీవు చేసిన అరాచకాలు అవినీతి కబ్జాలు తెలిసి ఎమ్మెల్యే నిన్ను దూరం పెడితే ఈ రోజు తెలుగుదేశం అంటూ అవాకులు చవాకులు పేలుతున్నావా అని సిద్దవటం వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరి రెడ్డి లు తెలిపారు. ఆదివారం వారు విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద బాబు నువ్వు ఎవరు అసలు ఈరోజు ఎమ్మెల్యే, ఆయన సోదరులు లేకుంటే నీ బ్రతికేంది మీ నాన్న డీలరు నీవు ఈరోజు కోట్లు పెట్టి ఇల్లు కట్టావంటే ఆ ఇంటిలో మేడా రఘునాథరెడ్డి చెమట వల్లే నన్నారు. సుండుపల్లెలో నువ్వు దోచుకున్న మైనార్టీ, ఎస్సీ భూములు తప్ప నీ సొంత శ్రమ ఏమీ లేదని గ్రహించు. నీవు ఎక్కడ అడుగుపెట్టిన అక్కడ నాశనమే పీలేరు రాజకీయాలు చేసి పార్టీని నాయకులను భ్రష్టు పట్టించి సుండుపల్లి చేరినావు. సుండుపల్లెలో మైనార్టీల భూములు కబ్జాలు చేస్తివి మైనార్టీల స్థలాలు దౌర్జన్యంగా లాక్కున్నాడని విమర్శించారు. అలాగే లక్ష్మీదేవి అనే ఎస్సీ మహిళ వితంతువుకు చెందిన భూమిలో మామిడి చెట్లు నరికేసి కంచెను తొలగించి దౌర్జన్యం చేశాడని అతని మీద ఎస్సీ,ఎస్టీ యాక్టు కింద కేసు నమోదై జైలుకెళ్లి వచ్చాడన్నారు. కోర్టుకు తిరుగుతున్నావు నీది బతికేనా సుండుపల్లి, పీలేరులో ఎక్కడికివెళ్లి పెద్దబాబు అని పేరుచెబితే నీభాగోతాలు చెప్తారని అన్ని దౌర్జన్యాలు ఆక్రమణలు చేశాడన్నారు. ఎంత మంది మైనార్టీలు ఆస్తులను నీవల్ల పోగొట్టుకున్నారు. ప్రభుత్వ భూములను ఎన్ని అమ్మినావు ప్లాట్లేసి ఆరోజు వైఎస్ఆర్సిపి పార్టీలోకి మేడా మల్లికార్జున రెడ్డి, వెళ్లినప్పుడు పార్టీకి ద్రోహం చేసి వెన్నుపోటు పొడిచే తెలుగుదేశం పార్టీని వీడి వెళుతున్నావు. మీ దగ్గర నీతి ఉందా అని అడిగావు. నీకు దగ్గర నీతీ వుంటే వైసీపీకి ఏలా ఎంత ప్యాకేజీ దొబ్బి వచ్చినావు. సుండుపల్లికి వెళ్లి ఇన్చార్జిని అని సర్పంచి ఎంపీటీసీలను ఇనానిమస్ చేస్తానని నాయకులందరిని

మిగతా 2లో

## బద్వేలు టిడిపిలో చిచ్చురాజేస్తున్న అభ్యర్థి ఎంపిక వ్యవహారం

# టిడిపిలో 'అసమ్మతి' సెగలు

### - రెండు వర్గాలుగా చీలిపోయిన పార్టీ



**కలసపాడు, మేజర్ న్యూస్:**

కడప జిల్లాలోని ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గమైన బద్వేలులో మూడు ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థుల మార్పు ఉన్నత ఉద్యోగాలు చేసుకునే తమకు రాజకీయాలపై ఆశ కల్పించి గొంతు కోస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ రాజశేఖర్‌ను మార్చి కొత్తవారిని నియమించడంతో తారా స్థాయికి చేరిన అసంతృప్తి. టిడిపి నాయకురాలు విజయమ్మ తీరుపై దళిత వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత.పార్టీ అసంతృప్త నేతలతో కలిసి ప్రచారం మొదలుపెట్టిన పాతఅభ్యర్థి డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తాము ఉన్నతస్థానాలను పోగొట్టుకొని అధిష్టానంపై నమ్మకంతో ఆస్తులు ఉద్యోగాలను పోగొట్టుకొని రాజకీయ రంగంలో మా జాతి ప్రజలకు సేవ చేసేందుకు వారి అభ్యున్నతికి మా పెద్దలు ఎదుర్కొన్న అనేక అవమానాలు కష్టాలు బాధలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యావంతులమైన జాతి అభ్యున్నతికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో రాజకీయరంగంలోకి అడుగుపెట్టడం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగాలను తృణప్రాయంగా పోగొట్టుకొని సామాజిక సేవకు రాజకీయ రంగంలో మా జాతి బిడ్డల బాధలను తీర్చాలని ముఖ్య ఉద్దేశంతో ముందుకు వచ్చామని బద్వేలు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో పోటీచేసేందుకు గతంలో ఓడిపోయిన వారికి అవకాశం కల్పించి మరోసారి వారిని గెలిపించేందుకు ప్రయత్నించాల్సిన పార్టీ పెద్దలు తమ స్వార్థం కోసం పలు రకాలుగా రాజకీయాల్లోకి వచ్చే ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్న ఆరోపణలు విమర్శలువచ్చాయి. ఎస్సీ నియోజకవర్గ ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ స్థాపించిన మొదటగా పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామానికి చెందిన యంబడి సింగరయ్య 1983లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు అనంతరం 2009లో లక్కినేని అమృత్ కుమార్(చెన్నయ్య), 2014లో ఎన్‌డి విజయజ్యోతి, 2019లో డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ అపజయం పాలయ్యారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాజశేఖర్‌కు అవకాశం ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజలకు రాజకీయ నాయకులకు ఎవరికి కూడా అర్థం అయ్యే పరిస్థితి లేదంటూ పోతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో డాక్టర్ రాజశేఖర్ ఇవ్వాల్సిన అవకాశాన్ని బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ రోషన్న మరో కొత్త వ్యక్తిని రంగంలోకి దించేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ మూడు ముక్కలు అయ్యేలా ఉన్నదని పలువురు రాజకీయ మేధావులు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు

మిగతా 2లో

## మౌలిక సదుపాయాలకు నోచుకోని ఎస్టీ కాలనీ





## బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత చంద్రబాబుదే

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



## తిప్పయ్యపల్లెలో శ్రీ సంజీవరాయస్వామి పొంగల్లు

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలోని తిప్పాయపల్లెలో ఘనంగా శ్రీ సంజీవరాయ స్వామి పొంగల్లు. నిర్వహించడం జరిగిందిసంక్రాంతికి ముందు వచ్చే ఆదివారం ఇక్కడ శ్రీ ఆంజనేయ స్వామికి మగవారు పొంగల్లు పెట్టె ఆనవాయితీ.పురాతన కాలం నుండి వస్తున్న ఆచారం గా ఆ గ్రామస్తులు చెబుతారు ఈ



ఆలయంలోకి మహిళలకు ప్రవేశం లేదు.మగవారు మాత్రమే స్వామి వారికి వంట వండి నైవేద్యం సమర్పణ.చేస్తారు ఈ గ్రామంలోని వ్యక్తులు ఎక్కడ ఉన్నా ఈ రోజు గ్రామానికి వచ్చి స్వామి దర్శనం చేసుకోవడం ఆచారం.గా వస్తుంది ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని జయిస్తాయి

**వేముల మేజర్ న్యూస్:** క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని జయించవచ్చునని యుసిఐఎల్ అధికారి ఎంఎస్ రావు పేర్కొన్నారు. ఆదివారం యుసిఐఎల్ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు నిర్వహించినటువంటి



ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా మైనింగ్ వర్సెస్ మిల్ క్రికెట్ టీంల మధ్య పోటీ జరగగా కిషోర్ భగత్ కెప్టెన్గా మరియు శేఖర్ బాబు వైస్ కెప్టెన్ గా వహచినటువంటి మైన్స్ టీం ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని విభాగాలలో ముందుండి ట్రోఫీని కైవశం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా విన్నింగ్ టీమ్‌కు యుసిఐఎల్ అధికారి ఎమ్మెస్ రావు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో విడుపు కార్యక్రమాలు మనిషికి నూతన ఉత్తేజాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తూ శారీరక శ్రమ ద్వారా మరింత ఉత్సాహవంతులు అవుతారని ప్రోత్సహించారు సిబ్బంది సర్కార్ చంద్రశేఖర్ చటర్జీ శ్రీకాంత్ వాసు మరియు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

**కడప మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని కడప టిడిపి ఇంచార్జి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని15వ డివిజన్ లో ఉన్న ఆంజనేయ స్వామి గుడి, నిరంజన్ నగర్ ఎస్టేట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ



వీధిలో క్రికెట్ ఆట ఆడి మాధవి రెడ్డి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కడప అసెంబ్లీ ఇంచార్జి సుంకర శ్రీనివాస్ టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసుల రెడ్డి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15 వ డివిజన్ ఫరీద నగర్ లో 50 కుటుంబాలు, పెద్ద ఎత్తున యువత టిడిపి పార్టీలో చేరారు మాధవి రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణను అడ్డుకోవటం బాధాకరం

### -రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆర్‌సిడిఎస్

**పులివెందుల మేజర్ న్యూస్:**మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి విగ్రహం అనంతపురంలో ఆదివారం నాడు విగ్రహారంభస్థం జరగకుండా అడ్డుకోవడం దారుణమైన విధానాన్ని అనంతపూర్ పోలీసులు వ్యవహరించడం దారుణం ఈ సంఘటనను పులివెందులలోని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ. ఆర్‌సిడిఎస్ ఖండించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్నో కుల సంఘాలన్నీ వాళ్ల నాయకుల విగ్రహాలను



ఆవిష్కరించారు కానీ ఎవరు కూడా దీని గురించి మాట్లాడలేదు ఒక రెడ్డి సంఘాలు చేసే ప్రతి పనిని అడ్డుకోవడం చాలా సహజంగా జరుగుతున్నది దీనిని బట్టి అర్థమవుతుంది ఏమనగా రెడ్ల ఐక్యతను విఘాతపరచడమే ఉద్దేశంగా కనిపిస్తుంది ఇప్పటికైనా రెడ్లందరూ కళ్ళు తెరిచి ఐక్యంగా యూనిటీగా ఉండేందుకు ప్రయత్నించాలని లేకపోతే మనుగడ కూడా కష్టంగా ఉంటుందని మన రెడ్డి సోదరులందరూ గ్రహించాలని కోరుతూ అధికార పక్షం ప్రతి కులానికి న్యాయం జరిగేటట్లు ప్రయత్నించాలి తప్ప అనగా తొక్కేందుకు ప్రయత్నం చేస్తే రెడ్లందరికి ఏకమైతే రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది కలుగుతుందని ఇటువంటి చర్యలు మానుకోవాలని ఇప్పటికైనా దయచేసి అన్ని సంఘాల నాయకులందరూ విభేదాలు మరచి అందరూ ఒకటిగా నడుచుకోవాలని కోరుచు స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు మా వంతుగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డికి మద్దతిస్తామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరుగుతుందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తెలిపారు.

## అధికార పార్టీపై రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకత

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా పనులన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గిడ్డంగివారిపల్లి చెరువు ముసుగులో అవినీతికి పాల్పడుతున్నారని, త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడతామని చెప్పారు. అలాగే అధికారులు కూడా ఇలాంటి అవినీతి పనులు చేయకుండా ఉండాలని, లేకుంటేవచ్చే టిడిపి ప్రభుత్వంలో జైలుకు పోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అన్ని చెరువులకు నీరు నింపండం జరుగుతుందని, గిడ్డంగివారిపల్లి పాత చెరువు కూడా నిరు నింపాలని కోరారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన తమకు లాభం లేదని, చేరకపోయిన తమకు వచ్చే నష్టం లేదన్నారు. అనిల్ ఎయిర్పోర్ట్లో యాధృచ్ఛికం కలిస్తే..ప్లాన్ గా కలిశారని సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం విడ్డూరమన్నారు. ఒకవేళ కలిస్తే మీకు వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. అవాస్తవాలు మాట్లాడకుండా, తెలుసుకుని మాట్లాడాలని సజ్జలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎస్పీ జయచంద్రారెడ్డి, ఎన్ఎస్ దర్బార్, డివి సుబ్బారెడ్డి, తెలంగాణవలి, వీరభద్ర, మహమ్మద్, డక్కారమేష్, మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, వేమానారాయణ, పోతిరెడ్డిశివ, ఆదినారాయణ, రమణ, పీరా సాహెబ్, అల్లాబకష్, మడక శ్రీను, ఈశ్వరయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## పెద్ద బాబు నోరు అదుపులో పెట్టుకో..

**(మొదటి పేజీ తరువాయి)**వాడుకొని అక్కడ వారికి పదవులు ఇప్పిస్తానని అందరూ ఆస్తులన్నీ అమ్మి నీకు డబ్బులు కట్టారు. కొంత మంది నాయకులను బెదిరించి వాళ్లు భూములు వ్యాపారం చేస్తుంటే వాళ్ళ దగ్గర కోట్లు తీసుకుని వాళ్లను పార్టీకి దూరం చేశావని దుయ్యబట్టారు. సుండుపల్లెలో కొంతమంది మీద తప్పుడు కేసులు పెట్టారంటున్నావ్ అదే వ్యక్తులు ఐదు కేసుల్లో ముద్దాయిలు ఇంకా ఎన్ని ఉన్నాయో అందులో నువ్వు కూడా ఒక కేసులో తప్పించుకున్నావ్ ఇంకో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మొదట ముద్దాయివి అటువంటి నీవు అవినీతి దౌర్జన్యకార్లను వెంటబెట్టుకొని నీ దౌర్జన్యాన్ని కొనసాగించావన్నారు. ఇవన్నీ తెలిసి ఎమ్మెల్యే దూరం పెడితే ఈరోజు ఇష్టం వచ్చినట్టు వాగుతున్నావ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే మూడోసారి మళ్లీ ఎమ్మెల్యే, మంత్రి కాబోతారని నువ్వు కనీసం వార్డు మెంబర్ కూడా నీకు గతి లేదన్నారు. నీకు ఎమ్మెల్యే సీటు ఇస్తారా? తెలుగుదేశం నాయకులకు తెలియదా నీ ముఖానికి ఇంతవరకు ఎవరైనా నిన్ను కండువా కప్పుకుందువు రా అని పిలిచారా? నీతో ఒక టీడీపీ నాయకుడైనా ఉన్నాడా? నేను తెలుగుదేశం పార్టీకి చేస్తానని చెబుతున్నావు కదా వాళ్లకు తెలుసు నువ్వు ఎప్పుడు ఏ పార్టీతో వెళ్ళిపోతావో అని తెలుసన్నారు. పీలేరు, సుండుపల్లె నాశనం చేసి రాజంపేట, నందలూరుకు వచ్చావు ఇక్కడ నాయకులను ప్రజలను మోసగించాలనా అని ప్రశ్నించారు. నీ గురించి ఏ పేపర్లో చూసినా, వాట్సాప్ గ్రూప్ లో చూసినా, నీ అవినీతి పంచాయితీ ఇలాంటి వ్యక్తి రాజకీయ నాయకుడు రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడటా ఏముందని నీ దగ్గర అభివృద్ధి చేసేది. ఈ రోజు ఎంతో కొంత అభివృద్ధి జరిగిందంటే రాజంపేటలో న్యాయం జరిగిందంటే అది ఒక మేడా మల్లికార్జున రెడ్డి వల్లనే వాళ్ల పేరు చెప్పుకుని నీవు బతకాలి తప్ప ఇప్పటికీ నీ పేరు ఎక్కడ చేప్పినా మేడా మల్లికార్జున రెడ్డి తమ్ముడుని చెబుతారని అది కాదన్న రోజు నీ బ్రతుకు కుక్కలు చింపిన విస్తరి అని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైసీపీ నాయకులు పాటూరు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో అసమ్మతి సెగలు

**(మొదటి పేజీ తరువాయి)**అభిమానులు గతంలో పార్టీ ద్వారా పనిచేసిన పార్టీకి వెన్నంటి ఉన్న పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులను విషయంలో తెలుగుదేశంపార్టీ అక్రమమార్గాల్లో ముందుకు సాగుతుందన్న విమర్శలు వెల్లువత్తాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో పాదయాత్ర పేరుతో బయటికి వచ్చిన బొజ్జ రోశన్న, గత ఎన్నికలలో పోటీపడిన ఓబులాపురం రాజశేఖర్ తోపాటు మరో మహిళా అభ్యర్థి కూడా అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని వదంతులు వ్యాపించాయి. అయితే ఈ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకొని పార్టీ అభ్యర్థిని మొదటగా ఎంపికచేసి ప్రజల్లోకి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అభ్యర్థుల నియామకంతోనే కాలయాపనచేస్తూ మరోసారి ఓడిపోయేందుకు ప్రణాళిక వేసుకుంటున్నారన్న వదంతులు వెల్లువెత్తుతున్నాయి. మరి దళిత కుటుంబాలలోని వ్యక్తులు పోటీచేసేందుకు తమ సామర్థ్యానికి మించి అన్నివిధాల సిద్ధపడుతున్నప్పటికీ రాజకీయ పార్టీలు రాజకీయ నిరుద్యోగులపట్ల వివక్ష చూపుతుందన్న విమర్శలున్నాయి. ఎన్నికలలో పోటీకి గతంలో పోటీ చేసిన రాజశేఖర్ ప్రస్తుతం పాదయాత్రతో ప్రజలను కలుస్తూ నేనే అభ్యర్థి అంటూ తెలుపుకుంటున్నా బొజ్జ రోషన్న ఇరువురు పోటీపడుతుండడంతో మూడో వ్యక్తిగా ఇటీవల కొత్తగా తెరమీదకి వచ్చిన మరో మహిళ అభ్యర్థిని బరిలోకి దిగినట్లు వదంతులు వెల్లువెత్తుతున్నాయి.ఈమె యస్సీ వర్గానికి చెందిన మహిళా కావడం అభ్యర్థిగా పోటీ విషయంపై పార్టీ అధిష్టానం తీసుకొనే నిర్ణయం.ఎవరి దృష్టిలో ఎవరిపై ఉందో నిర్ణయించాల్సిన విషయంలో బాధ్యత అధిష్టానం పై ఉందనే విషయం తెలిసిందే.ఐతే మహిళా అభ్యర్థి ఎస్సీ సామాజిక వర్గంతోనే కాకుండా ఆమె భర్త ఓసి వర్గానికి చెందినవాడు ఓసి వర్గంలో కూడా బంధువులు గట్టిపట్టు ఉన్నట్లు విజయం వైపు అడుగులు వేస్తూ ప్రజల్లో దూసుకు పోతుందని మేధావులు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## వైభవంగా నంది విగ్రహం ప్రతిష్ట

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలంలోని బీరంగి పంచాయతీ గూగుటికోనలో వెలసి ఉన్న బండెన్న స్వామి ఆలయంలో వైభవంగా నంది విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆదివారం ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి దంపతుల ఆధ్వర్యంలో నంది విగ్రహం కు ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టించారు. ఇటీవల స్ఫటిక శివలింగమును ఏర్పాటు



చేయగా, అక్కడే నంది విగ్రహమును ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులతో పాటు కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా దేవులపల్లి వెంకటరమణారెడ్డి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ గా దేవులపల్లి వెంకట రమణారెడ్డి బాధ్యతలు చేపట్టారు.మదనపల్లె కోర్టు నందు న్యాయవాదిగా ఉంటూ నేడు ఏపీపీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టునకు ఇన్చార్జిగా కూడా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజల



కేసుల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఏపీపీగా బాధ్యతలు చేపట్టిన దేవులపల్లి వెంకటరమణారెడ్డికి సహచర న్యాయవాదులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మౌలిక సదుపాయాలకు నోచుకోని ఎస్టీ కాలనీ



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలం ఆగ్రహం పంచాయతీ ఎస్టీ కాలనీ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్సీ/ఎస్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు లేని దౌర్భాగ్య స్థితిలో ఎస్టీ కాలనీ వాసులు జీవనాన్ని సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు మురుగు నీటి కాలువలు లేక మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడం వల్ల అంటురోగాలు కూడా వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్,లకు కూడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయని సరియైన నీటి సరఫరా,విద్యుత్ సరఫరా, రోడ్ల వసతులకు కూడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయని స్మశానవాటిక లేక కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే వాగులు, వంకలు,చెర్వుమొరవల్లో దహణసంస్కారాలు చెసుకోవాల్సిన దౌర్భాగ్య స్థితిలో కాలనీ వాసులు జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎస్టీ కాలనీలో సందర్శించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్,మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో- కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు,మాలమనాడు సీనియర్ నాయకులు కె గట్టప్ప, మహిళా నేత కె రాజమ్మ, భారతీయ అంబేడ్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చా రెడ్డయ్య,జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## స్మశాన సలం డాక్యుమెంట్ను రద్దు చేసుకున్న సర్పంచ్ భర్త ఆయన సోదరులు



**రామాపురం, మేజర్న్యూస్:** కర్నూల్ -చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం సర్వేనెంబర్ 97లో 0-61 సెంట్లుభూమి స్మశానంలో(పట్టా భూమి) ఉంది. ఈ భూమిని ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరుమీద స్మశానసలాన్ని రిజిస్టర్ చేసుకుని భూకబ్జాకు పడ్డారని శనివారం స్మశానం వద్ద గ్రామస్తులు నిరసన తెలిపారు. దీంతో సర్పంచ్ భర్త శివయ్య విషయం తెలుసుకొని ఆయన సోదరులు తో కలసి లక్కిరెడ్డిపల్లి రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి స్థలం సంబంధించిన ఎల్పీ నెంబర్ తప్పు పడడంతో మా పేరు మీద ఉన్న రిజిస్టర్ డాక్యుమెంటను రద్దు చేశామన్నరు. అనంతరం ఆదివారం మండల కేంద్రంలోని రామాపురంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామం సర్వేనెంబర్ 97 సంబంధించి 2-50 సెంట్లు విస్తీర్ణం భూమి ఉండగా గువ్వల చెరువు గ్రామం రెడ్డివారిపల్లి చెందన మదరాసు పట్టాభి రామయ్య 13/ 05/1943 లో గువ్వల ముస్లిం గ్రామస్తులు అయిన మకాన్ నన్నేమియా. అబ్దుల్ రెహ్మాన్. ఫతే. అహ్మద్. తదితరులకు. 0-61 వాళ్ల పేరు మీద రిజిస్టర్ చేయించారు. ఈ భూమిలో ఈ సర్వే నెంబర్లులో షేక్. నూర్ భానుకు 1-00 ఎకరా స్మశానానికి 0.61 సెంట్లు ఫోను పోను మిగిలిన 89 సెంట్లు భూమిని మిగిలి ఉంది. అందులో 0.61 సెంటు మాత్రమే మేము మిగులు భూమిలో రిజిస్టర్ చేయించుకున్నాము. ఇంకా మిగులు భూమి 28 భూమి ఉంది. ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించకపోక మాపై తప్పుడు ఆరోపణలు చేసి చేశారు. వీటి అన్నిటికీ కారణము రెవెన్యూ సిబ్బంది వీఆర్వో గ్రామ సర్వేలు సక్రమంగా ఎల్పి నెంబర్లుచేసి ఉంటే ఇలాంటి తప్పులుజరగవని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త శివయ్య .విజయ రాఘవులు. మల్లికార్జున పాల్గొన్నారు.

## దాడి ఘటనలో ముగ్గురిపై హత్యా యత్నం కేసు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**ప్రభుత్వ మద్యంషాప్లో సేల్స్మాన్పై జరిగిన దాడి ఘటనలో ముగ్గురిపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసినట్లు మదనపల్లె డీఎస్పీ కేశప్ప, 1 టౌన్ సీఐ వలిబసు వెల్లడించారు. మదనపల్లెలోని చిత్తూరు బస్టాండు వద్ద ఉన్న వైన్ షాపులో శనివారం రాత్రి చిల్లర కోసం సేల్స్ మాన్ మునీంద్ర నాయక్ పై పట్టణానికి చెందిన పలువురు దాడి చేసి తీవ్రంగా గాయపరిచడంతో పద్ధతులు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. విషయం తెలుసుకున్న మదనపల్లి డి.ఎస్.పి కేసప్ప ఆదేశాలతో సీఐ వల్లి బసు సేల్స్ మాన్పై దాడికి పాల్పడ్డ సయ్యద్ బాషా, కాలేషా అలియాస్ కాలు, ముబారక్పై హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అలాగే మరికొందరిపై దాడి కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సైతం నమోదు చేశారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని డిఎస్పి పేర్కొన్నారు.



## బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత చంద్రబాబుదే

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**
**- ఘనంగా జయహో బీసీ వాహనాలు ప్రారంభం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నల్లారి కిషోర్కుమార్రెడ్డి కితాబునిచ్చారు. ఆదివారం మదనపల్లి పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జయహో బిసి వాహనాలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరు కాగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,పార్లమెంట్ ప్రధానకార్యదర్శి దొరస్వామి నాయుడు, బీసీ సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప,వడ్డెర సాధికార కన్వీనర్ నారాయణ,గాండ్ల సాధికార కన్వీనర్ వెంకటరమణ, కురబ సాధికార కన్వీనర్ జనార్ధన్,సగర సాధికార కన్వీనర్ వేణుగోపాల్,గాండ్ల సాధికార కమిటీ సభ్యులు విజయ్ కుమార్,రాష్ట్ర బీసీ విభాగపు కన్వీనర్ రామ్మూర్తి ఇతర బీసీ నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. పేరుకు మాత్రం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని,చైర్మన్లు, డైరెక్టర్లకు కనీసం కుర్చీలు లేకపోవడం బాధాకరమన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం,కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేస్తామన్నారు.అనంతరం పి.సురేంద్ర యాదవ్



మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో బీసీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయన్నారు.ముఖ్యంగా ఆదరణ పథకం కింద సబ్సిడీ ద్వారా పనిముట్లను అందజేశారని,అర్హులందరికీ రుణాలు అందజేశారని,ఎక్కువ సంఖ్యలో రాజకీయ పదవులను ఇచ్చారన్నారు.వైకాపా పాలనలో బీసీలపై దాడులు,దౌర్జన్యాలు అమాంతం పెరిగిపోయాయన్నారు.బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు. జయహో బిసి వాహనాల ద్వారా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బీసీలను చైతన్య పరుస్తామన్నారు. ముఖ్యంగా మండల స్థాయి,నియోజకవర్గ స్థాయిలో వైకాపా ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహాన్ని ఎండగాడతామన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం,చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి బీసీలని ఏకతాటిపై తీసుకొస్తామన్నారు.

## 21న నంది, జాతీయ సేవారత్న పురస్కారాల ప్రధానోత్సవం



**పీలేరు మేజర్ న్యూస్:**వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తూన్న ప్రముఖులను గుర్తించి వారికి ఈ నెల 21న నంది, జాతీయ సేవారత్న పురస్కారాల ప్రధానం చేయనున్నట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ నెల 21న ఆదివారం పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, అలంకరణ, ఇంద్రజాలం, క్రీడలు, నటన, కవిత్వం, వైద్యం, వాస్తు, జాతకాలు, సామాజిక సేవలు, జానపద గీతాలు మొదలగు రంగాల్లోని వారికి మరియు కవులు, కళాకారులు, సంఘ సంస్కర్తలు, సినిమా, టీవీ కళాకారులు, దర్శకులు, నిర్మాతలు, రంగస్థల కళాకారులు, గాయనీ గాయకులు, సంగీత నృత్య కళాకారులు, విద్య, వైద్యం, న్యాయవాద, ఫ్యాషన్ డిజైనింగ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర రంగాలకు చెందిన వారు ఈనెల 12వ తేదీలోగా పంపాలని తెలియజేశారు.

## అయోధ్య శ్రీరాముల ఫోటోతో కూడిన కాషాయ ధ్వజాలు ఇంటింటికి కట్టిన బిజెపి నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 22 వ తేదీ సోమవారం శ్రీరామ జన్మభూమి అయోధ్య లో శ్రీ బాలారాముని ప్రతిష్ట సందర్భంగా వినాయక నగర్లో ప్రతి ఇంటికి అయోధ్య శ్రీరాముల ఫోటో తో కూడిన కాషాయ ధ్వజాలు ఆదివారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు వినాయక నగర్ రామసేవకులు కట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ జి శివప్రసాద్, విభాగ్ భౌతిక ప్రముఖ ప్రసాద్, జి జేష్ట స్వయంసేవక్ నరసింహులు, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, యాదవ్ శివకుమార్, పరమేశ్వర రావు, ముత్యాల శ్రీశ్రీ చంద్రమోహన్, శివ, రాజు, శ్యామ్, మధు, సంజయ్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీ పాటి మింద పాలెం ఎస్టీ కాలనీ మోటార్ కాలిపోయిందని త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలపగా ,వెంటనే స్పందించి త్రాగునీటికి ఇబ్బంది పడకూడదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు, ఆదివారం వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజ రెడ్డి ఆధ్వర్యంలో మోటారు పంపు కొత్తది బిగించారు. అనంతరం గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు,ధ్వజా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర ఆర్డబ్ల్యూఎస్ జేఈ రమేష్ వైఎస్ఆర్ సీపీ నాయకులు రాజేంద్ర కృష్ణారెడ్డి ప్రతాపరెడ్డి ,ప్రసాద్ రెడ్డి , రమణారెడ్డి, వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జరిగే వికసిత భారత్ సంకల్పయాత్రను జయప్రదం చేయాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జనవరి 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కాకిరేనిపల్లె నుంచి ప్రారంభమగునని భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ నేటి నుండి వికసిత భారత్ సంకల్పయాత్ర కాకి రేణి పల్లె నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సభ్యులు అభిమానులు ఈ కార్యక్రమం నందు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంకల్ప యాత్ర నందు ఒక ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను ప్రభుత్వ ఉద్యోగులు వివరించడం జరుగుతుందని వివరించారు. కావున అందరూ నేటి మధ్యాహ్నం రెండు గంటలకు గోపికృష్ణ స్కూల్ దొరసానిపల్లె నందు అందరూ హాజరై అక్కడ నుంచి కాకిరేనిపల్లెకు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి హాజరవుతారని, కావున అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.



# నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 08న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగులకు దోమతెరలు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు ఆదివారం లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రొద్దుటూరు జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాష్ రావు 75 వ జన్మదిన సందర్భంగా ఆయన మనవడు అశుతోష్ మౌలి , పవన్ కుమార్ చేతుల మీదుగా పట్టణంలోని దాదాపు 75 మంది నిరుపేద దివ్యాంగులకు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ , గౌరవ అధ్యక్షులు చలపతిరావు, జొన్నలగడ్డ అశుతోష్ మౌలి, పవన్ కుమార్, సుబ్రహ్మణ్యం రామలింగేశ్వర, సత్యనారాయణ ,కిరణ్ కుమార్ లలిత గుప్తా, దివ్యాంగుల నాయకులు అబ్దుల్ రషీద్, సంజీవ్ హనుమంతు, సావిత్రి, లక్ష్మీదేవి, జాషువా పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : మండలంలోని చౌటపల్లి పంచాయతీలో గల రాచమల్లు కాలనీలో ఆదివారం ఆ కాలనీ అభివృద్ధి పనులకు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆదరణ కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, చౌటపల్లె సర్పంచ్ మార్తల చంద్రబాబు రెడ్డి, ప్రొద్దుటూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తల ఓబుల్ రెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబరు కాకర్ల నాగ శేషారెడ్డి, కాలనీవాసులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# రెండో రోజుకి చేరిన మహారాజ శ్యామల చండీహోమం

**- హాజరైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ఏపీకి మరోసారి ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తంబళ్లపల్లె నియోజకవర్గం తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు అధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు శ్రీదశమహావిద్య సమేత మహారాజ శ్యామల చండీహోమం రెండో రోజు అత్యంత వైభవంగా జరిగింది.మూడు రోజులుపాటు జరిగే ఈ హోమానికి రెండవ రోజు ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,రాయచోటి నియోజకవర్గ నాయకులు మండ్లిపల్లి రాంప్రసాద్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, నాదెండ్ల విద్యాసాగర్,షంషీర్,గిరీష్ కుమార్ హాజరయ్యారు.నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కట్టా దొరస్వామి నాయుడు,టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కట్టా దొరస్వామి నాయుడు జరిపిస్తున్న మహారాజశ్యామల చండీ హోమం ఎంతో అద్భుతంగా జరుగుతోందన్నారు.ఈ యాగం ద్వారా తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టంగా తయారవుతుందన్నారు.ఆనంతరం కట్టా దొరస్వామి నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అంటే తనకు ఎంతో అభిమానమని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన సంకల్పమన్నారు.మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న ఈ హోమానికి స్థానిక నాయకుల సహకారం మరువలేనిదన్నారు.వేద పండితులు ఎంతో శాస్త్రోక్తంగా ఈ హోమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ హోమం తెలుగుదేశం పార్టీలో నూతనేత్తాజాన్ని నింపుతుందన్నారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి చివరిరోజు హోమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# సంక్రాంతి సందర్భంగా బధిర మహిళలకు ముగ్గుల పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ కడప అసోసియేషన్ ఫర్ డెఫ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా బధిర మహిళలకు ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి శివరామకృష్ణా రెడ్డి, బదిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ కిషోర్, రాష్ట్ర బదిరుల సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ ప్రసన్నకుమార్, అమరావతి సుబ్బరాయుడు పాల్గొని బహుమతులు అందజేశారు.



# ముఖ్యమంత్రిని, ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి నీకుందా?

**-పార్టీ కోసం ఎమ్మెల్యే కోసం ప్రాణాలైనా ఇస్తాం**

**-విజయ శేఖర్ రెడ్డి ఎన్నికల డ్రామా మానుకో**

నందలూరు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని, ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డిని ఏక వచనంతో మాట్లాడుతూ విమర్శించే స్థాయి విజయ్ శేఖర్ రెడ్డికి లేదని వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు అన్నం నాగేంద్ర మూర్తి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి కి తిరిగి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ దక్కడంతో ఓర్చుకోలేక కనీసం తెలుగుదేశం పార్టీ కండువా కూడా కప్పుకొని నీకు తెలుగుదేశం పార్టీ టికెట్ వస్తుందని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. దివంగత ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు దగ్గరనుంచి తెలుగుదేశం పార్టీని లాక్కున్న పరిస్థితి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లది అని అని అన్నారు. కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీ పెట్టుకుని తన ఫోటోతో 151 ఎమ్మెల్యే సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిపించుకున్న స్థాయి అని, డబ్బులు తీసుకోవాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదన్నారు. 2019 ఎన్నికల్లో రెండు కోట్లు డబ్బులు తీసుకుని వైకాపాకు పనిచేసిన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. సుండుపల్లి, వీరబల్లి లో నువ్వు చేసిన అరాచకాల చరిత్ర మా దగ్గర ఉందని, తండ్రి సమానులైన అన్న మేడ మల్లికార్జున రెడ్డిని చేతకాని ఎమ్మెల్యే అని మాట్లాడడం సరికాదన్నారు. నియోజకవర్గంలో ఏఏ పంచాయతీలో ఎంత అభివృద్ధి చేశారు చూపించడానికి మేము సిద్ధమే అని సవాల్ విసిరారు. వార్డు మెంబర్గా కూడా గెలవని నువ్వు ముఖ్యమంత్రిని ఏక వచనంతో ఇంకొకసారి మాట్లాడితే పార్టీ కోసం, ఎమ్మెల్యే కోసం ప్రాణాలు అర్పించేందుకు అయిన సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే వైసీపీ నాయకులు నరసయ్య, జిల్లా యువ నాయకులు పల్లె గ్రీస్మంత్ రెడ్డి లు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి వల్లే నీకు గుర్తింపు ఉందని నీ తమ్ముడిని ఏకగ్రీవంగా సర్పంచ్ ను చేసింది మీరు ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి ఎమ్మెల్యే కారణమని ఇంకొకసారి ఎమ్మెల్యే అని మాట్లాడితే తగిన శాస్తి చేస్తామని హెచ్చరించారు. ఎలక్షన్ల సమయంలో డబ్బుల కోసం నోటికొచ్చినట్లు మాట్లాడితే డబ్బులు వస్తాయని రాజకీయ డ్రామాను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ కలీం, పాలగిరి సుధాకర్ రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, అరిగే నాని, కాకిచంద్ర, లు పాల్గొన్నారు.

# అవోపా అధ్యక్షునిగా బిజిఎస్ సునిల్

**- అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం**

**వేంపల్లె మేజర్ న్యూస్:**ఆర్యవైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(అవోపా) నూతన అధ్యక్షునిగా స్థానిక బిజిఎస్ ఎలక్ట్రానిక్స్ అధినేత సునీల్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం శ్రీవాసవి కళ్యాణ మండపంలో అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా బిజిఎస్ సునిల్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా అవోపా ద్వారా పేదలకు వివిధ రకాల వైద్య సేవలతో పాటు ఇతరత్రా సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. సభ్యులందరూ అందుకు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దొంతు లక్ష్మిశెట్టి, ద్వారకనాథ్, కార్యదర్శి కృష్ణకిషోర్, కోశాధికారి దొంతు సతీష్, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైంది

## రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి..

**కడప మేజర్‌న్యూస్ :** అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని విద్యారంగం అభివృద్ధి అస్తవ్యస్తంగా ఉందని రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆదివారం కడప నగరం వేదికగా జరుగుతున్న రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్( ఆర్‌ఎస్‌యు) 9వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా స్థానిక సంధ్య సర్కిల్ నుంచి ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ ప్రదర్శనలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన( ఆర్ ఎస్ యు) నాయకత్వం పాల్గొన్నారు అనంతరం ఎస్ వి ఆడిటోరియంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి అధ్యక్షతన మహాసభ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని శాఖల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రం ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. ఆర్‌ఎస్ యు నాయకత్వంలో చేస్తున్న ప్రతి పోరాటానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఆర్‌ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లా డుతూ ఈ మహాసభలకు రాష్ట్రంలోని 200 మంది పైగా ఆర్‌ఎస్‌యు నాయకత్వం పాల్గొనింది అన్నారు. ఏడాది పాటు జరిగిన పోరాటాలపై చర్చించారు. 2014 విభజన చట్టంలో ఉన్న అంశాలపై మాట్లాడారు. రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు అవుతున్న ప్రత్యేక హోదా లో తెలిపిన అంశాలు ఏ ఒక్కటి నెరవేరలేదు అన్నారు. అందులో పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు పరిశ్రమ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ బెల్ నాసిక్ పరిశ్రమ, కర్నూల్ లో 400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్ట్ చిత్తూరులో చెన్నై విశాఖ పరిశ్రమకు కారిడార్ నిర్మాణం లాంటి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు. బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర స్థానిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును కూడా ప్రైవేటీకరణ చేసి ఏపీకి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రానికి చెందిన పార్లమెంటు, రాజ్య సభ సభ్యులుఎవరుకూడా ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా పోరాటంచేయలేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ఇక్కడి భూగర్భంలో 64 రకాలఖనిజనిక్షేపాలుఉన్నాయన్నారు. సున్నపు రాయి, విలువైన ఇనుము, అత్య ంత విలువైన డోలమైట్,బంగారము,వజ్రాలుఈనేలలో ఉన్నాయన్నారు. వీటి ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి కలిగి నిరుద్యోగ సమస్య లేకుండా పోతుందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, కడప నగర అధ్యక్షులు హరి, సుమంత్, చెన్న కృష్ణారెడ్డి, రోహిత్‌తో పాటు ఆయా జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర ప్రజలకు బాబు షూరిటీ- బీటెక్ రవితో అడిగేద్దాం



**తొండూరు మేజర్‌న్యూస్ :** బాబు షూర్యుటీ-భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని అగుడూరు గ్రామంలోటీడీపీ-జనసేనఉమ్మడి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అగుడూరు గ్రామ ప్రజలను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి బీటెక్ రవి మండల పరిశీలకుడు మారెడ్డి జయభారత్ రెడ్డి మారెడ్డి జోగిరెడ్డి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, అగుడూరు టీడీపీ నాయకులు మారుతీ దేశాయి రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చా మనోజ్ కుమార్ రెడ్డి, మారుతి యాదవ్ చంద్రమౌళీశ్వర రెడ్డి, సంజీవ రెడ్డి పుచ్చ ప్రసాద్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# సీఎం సొంత జిల్లాకు చేసిందేమీ లేదు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని మాలెపాడు గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు నియోజకవర్గం ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి కర పత్రాలు మంచి బాబు ప్రవేశపెట్టిన మినీ మేని ఫెస్టోలోని ప్రతిఅంశాన్నివివరిస్తూ రాష్ట్రంలోని వైసిపి ఆరాధిక ప్రభుత్వం మీద ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత మొదలైం దని రాష్ట్ర జనసేన తెలుగుదేశం నాయకత్వంపై పూర్తిస్థాయి నమ్మకం ఏర్పడిందని ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని రాష్ట్ర ప్రజలకు తెలుగు దేశం పార్టీకి సంపూర్ణ విజయం కలిగిం చేందుకు సిద్ధంగా ఉన్నా రన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంతో పాటు సొంత జిల్లాకు కూడా చేసిందేమీ లేదు కాబట్టి మొట్టమొదటగా ఇక్కడ నుంచి గద్దెదించే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కొనసాగిస్తామన్నారు. మూవీస్ రెడ్డి ఆధ్వర్యంలో మాలిపడకు చెందిన మేకలఈశ్వర్‌రెడ్డి,గుల్లదుర్తిరవీంద్రారెడ్డి, సుబ్బయ్యతో పాటు పది కుటుంబాల వైసీపీ నుంచి తెలుగు దేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ చదివాళ్ల జయరామిరెడ్డి, సీఎం సురేష్ నాయుడు, మాలపాడు కు చెందిన మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,యర్రగుంట్ల మున్సిపాలిటీ, మండల చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హార్సిలీహిల్స్‌లో మిట్స్ కళాశాల విద్యార్థుల ట్రెక్కింగ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ఆఫ్‌టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎన్.సి.సి క్యాడెట్స్ బి.కొత్తకోట మం డలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోబాగంగాకళాశాలలోని ఎన్.సి.సి క్యాడెట్స్ ఉదయం హార్సిలీ హిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. దేశ రక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు.కళాశాల ఎన్.సి.సి




క్యాడెట్స్ సుమారు 100 మంది ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమం పాల్గొన్నారని,అధ్యాపకులు ఉన్నారన్నారు. విద్యా ర్థులకు రోప్ హ్యాండ్లింగ్,హిల్ క్లిబింగ్ మొదలైన వాటిపై శిక్షణను అందజేశామని ఆయన అన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభించి11గంటలకుచేరుకున్నట్లుఆయన అన్నారు. హిల్స్‌లోక్యాడెట్స్‌కుసి-సరిటిఫికేట్, బి-సర్టిఫికెట్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శాశ్వత శిక్షకుడు ఎం.ఎం.నాయుడు-హవల్దార్ఎ.పటేల్-హవల్దార్35-ఎబెటాలియన్ చిత్తూర్ పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి స్థలం అందజేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** గతంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి వారి అసోసియేషన్ ఆఫీసు కొరకు స్థలం లేదని మీరు ఇప్పించాలని కోరడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కామనూరు రోడ్డు లోగల ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా 10 శెంట్లు స్థలం 40 లక్షల రూపాయలతో కొని ఇవాళ వారి పేరు మీద రాసి అసోసియేషన్ వారికి ఆ పత్రాన్ని అందజేయడం జరిగినది అందుకు అసోసియేషన్ వారు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, ఫొటోస్ అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మహిళ నాయకురాల్లు పాల్గొన్నారు

# గవర్నర్ చేతుల మీదుగా జెఎన్టియు విద్యార్థికి బంగారు పతకం...




గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకుంటున్న జయప్రకాష్

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కాలవపల్లి పంచాయతీ బాట్లోపల్లి చెందిన బండారు సాంబశివ కుమారుడు బండారు జయప్రకాష్‌కలికిరిజేఎన్టీయూ కాలేజ్‌లో బీటెక్ 2019/2023 సంవత్సరంలో టాపర్గా నిలిచి శనివారం అనంతపురం జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బండారుజయప్రకాష్‌బంగారుపతకంఅందుకున్నారు.విద్యార్థినిజయప్రకాష్ ను కలికిరిజేఎన్టీయూప్రిన్సిపల్‌రంగనాథన్‌సిబ్బంది,గ్రామస్తులు అభినందించారు.

# కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

## - డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్

**రాయచోటి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పై కుట్ర పూరితంగా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో,వైకాపాపై ప్రజా వ్యతిరేకత తారస్థాయికి చేరడంతో సజ్జల మతిభ్రమించిమాట్లాడుతున్నాడని ఆయన అన్నారు. 2009 లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలోమరణించినప్పుడు కాంగ్రెస్ పై చెయ్యని ఆరోపణలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటున్న సమయంలో తప్పుడు ఆరోపణలు చేయడం నీచ రాజకీయాలకు నిదర్శనం అన్నారు.రాజశేఖర్ రెడ్డి మరణించినప్పుడు ఒక ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆస్తులను ధ్వంసం చేసి మళ్లీ అదే సంస్థ వారికి రాజ్యసభ పదవులను కట్టపెట్టుటలో ప్రముఖ పాత్ర వహించిన వారు ఎవరో ప్రజలందరికి బాగా తెలుసని, రాష్ట్ర రాజకీయాలు ఎట్టి దుస్థితిలో ఉన్నాయోకూడ రాష్ట్ర ప్రజలకు తెలుసని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. వైకాపా నాయకులు ఏం చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫిక్, డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ వలీ, పట్ట అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ లు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 211ఎ సభ్యులుగా 30 మంది ప్రమాణస్వీకారం



**పీలేరు మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 211ఎలో ఉన్నటువంటి 30 క్లబ్బులకు సంబంధించిన ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరలకు జోన్ చైర్మన్ క్యాబినెట్ ట్రెజరర్ క్యాబినెట్ సెక్రటరీ వైస్ గవర్నర్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గవర్నర్ లకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్ఎస్ నాగభూషణ చేతుల మీదుగా అందరికీ ప్రమాణ స్వీకారం ఉత్సవాన్ని ఆదివారంపీలేరు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు నిర్వహించడమైనది ఈ సందర్భంగా 2024 గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు డిస్టిక్ వి211ఎ లో ఉన్నటువంటి అన్ని క్లబ్బులను ఉన్నత స్థితికి తీసుకువెళతానని ఇప్పుడు ఉన్న క్లబ్బులనే కాకుండా ఇంకా ఐదు క్లబ్బులను కూడా ఏర్పాటు చేస్తామని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలియజేయడం జరిగింది. మదనపల్లికి చెందిన పులిరాజా ఆనంద్ క్యాబినెట్ సెక్రటరీగా వైస్ గవర్నర్స్ యమ్. నగేష్ , పామిడి నాగరాజా, ఆమూరి మహీధర్ క్యాబినెట్ ట్రెజరర్ గా రమేష్, రీజియన్ సెక్రెటరీ గా పామిడి జయచంద్ర, పశుపర్తి బాలాజీ , ఓఆర్.నాగేంద్ర జోన్ చైర్పర్సన్ గా జుటూరు అరవింద్ , నరేంద్ర ,సకల రమేష్,అరూరు రామ్మూర్తి డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్‌గా చిత్తూరు బదరీ నాథ్ లక్ష్మీనారాయణ అనంత మహేష్ ,లక్ష్మీపతి అశోక్ పీలేరు కు చెందిన చెందిన తులసి కృష్ణ, భరత్, హరి ప్రసాద్, గణపతి చెంగయ మొదలగు వారికి డిస్టిక్ ఆఫీసర్లుగా నియామక పత్రాలను జారీ చేయడం జరిగినది. జిల్లాలోని 23 క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ల రావడం జరిగినది ఈ కార్యక్రమానికి హోమ్ క్లబ్ గా వాసవి క్లబ్ గ్రేటర్ అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.

# వాసవి క్లబ్ చైర్ పర్సన్‌గా అరవింద్



**పీలేరు మేజర్‌న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి211 వాసవి క్లబ్ గ్రేటర్‌కు జె అరవింద్ బాబు జోన్ పర్సన్‌గా 2024కు గాను ఎన్నుకోవడం జరిగింది. పీలేరు ఆర్య వైశ్య కళ్యాణ మండపంనందు ఇంటర్నేషనల్ సెక్రెటరీ నాగభూషణ్, గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు వీరి సమక్షంలో ఆదివారం ఉదయం పీలేరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్, రొంపిచర్ల వాసవి క్లబ్, చిన్నగొట్టిగళ్ళ వాసవి క్లబ్ ఫ్యామిలీ ఈ నాలుగు జోన్లను కలుపుకొని ముందుకు తీసుకెళ్తామని 2023 సంవత్సరం విశేష రీతిలోసేవా కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో పదోన్నతి లభించిందని. అందుకు గాను 2023 సూపర్ బెస్ట్ క్లబ్ నా బహుమతి అందుకోవడం జరిగిందని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకురి గాయత్రీ చేతులమీదుగా విజయవాడలో అందుకోవడం జరిగిందని తెలిపారు. 2024 సంవత్సరంవాసవిక్లబ్‌నిర్వహించేకార్యక్రమాలునాలుగు జోన్లను తప్పనిసరిగా అభివృద్ధి చేస్తామని నాలుగు జోన్లను మరోసారి ఇంటర్నేషనల్ అవార్డు వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. వీరి నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ మెంబర్లు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

## న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలి - వలసిగాండ్ల సుబ్బరాయుడు




**కడప మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ,మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలనిడిఎంకె విద్యార్థి యువజన విభాగం అధ్యక్షులు వలసి గాండ్ల సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రవీంద్ర నగర్ లోని చెత్త డంపు వద్ద మీడియాతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా చట్టంలోని లొసుగులు ప్రయోగిస్తారా అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక,కర్షకవర్గాలపట్ల వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణంగా ఉందన్నారు. అంగన్ వాడీలు విధుల్లోకి చేరకపోతే ఎస్మా చట్టం ప్రయోగించాల్సి వచ్చింది అని చెప్పడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు..

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం వేడుకలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట లోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. వారు జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు వక్రత పోటీలో నిర్వహించి గెలుపొందిన వారందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోతుగుంట రమేష్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ స్వామి వివేకానంద 161వ జయంతి మరియు యువజన దినోత్సవం శుభాకాంక్షలు స్వామి వివేకానంద భారత దేశ గొప్పతనాన్ని హిందూ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మేధావి ఋషి అని అన్నారు వారు యువతకు ఆదర్శప్రాయాలు వారు చెప్పిన అనేక కొటేషన్స్ నేటికీ ఎన్నటికీ ఉపయోగపడతాయని వాటిలో కొన్ని లేవండి మేల్కొండి గమ్యాన్ని చేరే వరకు విశ్రమించకండి.ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన వందమంది యువత నాకు లభించినట్లయితే ప్రపంచాన్నే మార్చివేస్తాను. బి అని చెప్పిన గొప్ప మేధావి స్వామి వివేకానంద అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు రమణ రమణయ్య సుబ్బయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

# రామాపురంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ బొజ్జ రోషన్న ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు గ్రామ నాయకుల తోకలసిముందేప్రకటించిన పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ, ప్రజలకు నమస్కరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మార్కెట్ చైర్మన్ సాధనకారి రంతు , మండలపార్టీ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి నాయకులు ఏనుముల వెంకట రెడ్డి, బాసిరెడ్డి వీరా రెడ్డి,రసూల్ , నర్రా వెంకట శివా రెడ్డి , నారాయణ రెడ్డి, భాష టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు హక్కులు అడుగుతే ఎస్మా ప్రయోగించడం దారుణం

## రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2ను ఉపసంహరించుకోవాలి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలకు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుపరచాలని గత 27 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంచాల.పుష్ప రాజు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు.ఆదివారం జమ్మల మడుగు లో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జగన్ నియంత పోకడలకు పరాకాష్ట అని ఆయన అన్నారు.అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 2 తక్షణమే ఉపసంహ రించుకోవాలి. అంగన్వాడీల ఉద్యమానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్య కర్తలకు బెదిరింపులు, దాడులు,దౌర్జన్యాలు,ఎస్మా లాంటి చట్టాలు ప్రయోగించడం వల్ల అంగ న్వాడీలు సమ్మె విరమిస్తారని అనుకోవటం పాలకుల భ్రమేనని ఆయన అన్నారు. అంగన్వాడి కార్యకర్తలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా తర్వాత మనుగడ సాధించిన సంఘటనలు లేవని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సమ్మెను విరమింప చేయాలనిఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జమ్మలమడుగు టౌన్ ప్రెసిడెంట్ పదముత్తం ఎస్సీ సెల్ సంజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పుష్పరాజు

# మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ కార్మికులు 13 రోజులుగా చేస్తున్న ధర్నాకు జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సంఘీభావం తెలిపారు ఆదివారం.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూమున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26000 వేతనం మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కూడా ఆదేశించి కాబట్టి మున్సిపల్ కార్మికులు చేస్తున్న డిమాండ్ న్యాయమైనది అన్నారు.అలాగే రిటైర్మెంట్ తర్వాత రూ.10 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరడం సబబు అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడుమున్సిపల్‌కార్మికులునిరసనలు చేపట్టి నప్పుడు ప్రభుత్వం చర్చలకు పిలిచి మాట్లాడేదని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందనిఅన్నారు.ఊరు అందంగా ఉందంటే కారణం మునిసిపల్ కార్మికులు అని, అలాంటి వారి న్యాయమైన డిమాండ్ ను తాను కూడా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మీకున్యాయం చేస్తామనిఆయనహామీ ఇచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రిగాచంద్రబాబు ని గెలిపించి రాష్ట్రాభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సీపీఎం, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపిన భూపేష్ రెడ్డి

# దుబాయ్‌లో ఉపాధి కోల్పోయిన వారికి అండగా నిలచిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దుబాయిలోని కరమా ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది. ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని వైఎస్ ఆర్సిపి నాయకులుతరపట్ల మోహన్ గ్రహించి వెంటనే వైఎస్ఆర్సిపి ఎన్ఆర్ఐ అడ్వైజర్స్ శ్రీ ప్రసన్న సోమిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. సమస్యను తెలుసుకున్న ప్రసన్న సోమిరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు మహమ్మద్ జిలాన్ భాష, రెడ్డియ్య రెడ్డి, శ్యామ్ రెడ్డి స్పందించి, ఉపాధి కోల్పోయిన తెలుగు వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నిత్యవసర సరుకుల పంపిణీకార్యక్రమంతధానంతరం,ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వారితో చర్చించి, వారి వివరాలను తెలుసుకొని మరియు వారికి ఉద్యోగ కల్పనకు కావలసిన సహాయం చేస్తామని, ఇబ్బందుల్లో ఉన్నవారికి వైఎస్ఆర్సిపి ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చి, ఏపిఎం ఆర్టఎస్ బీమా పథకం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల గురించివివరించి వచ్చే ఎలక్షన్లలో మళ్లీ జగనన్నను గెలిపించుకు నేందుకు తమ వంతు సహాయం చేయాలని కోరుకున్నారు. కష్టాల్లో ఉన్నామని తెలుసుకొని వెంటనే స్పందించి వారిని ఆదుకొని మరియు మీకు మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులకు అక్కడున్న తెలుగు వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమకు అండగా నిలుస్తున్న వైఎస్ఆర్సిపి గెలిపించుకోవడంలో తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ ప్రసన్న సోమిరెడ్డి , మహమ్మద్ జిలాన్ భాష , రెడ్డియ్య రెడ్డి, శ్యామ్ రెడ్డి, తరపట్ల మోహన్, చిల్లే తాతాజీ, పాస్టర్ యోహాను, కొల్లే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త స్థాయి కూడా విజయ్‌కి లేదు

## మంచి జరిగితేనే ఆశీర్వదించాలన్న జగనన్న - టిడిపి నేత విమర్శలపై యువజన విభాగ అధ్యక్షులుపోరెడ్డి,జస్వంత్ రెడ్డి ధ్వజం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసిపి కార్యకర్త స్థాయికి కూడా టిడిపి నేత ఆకులగారి విజయ్ సరికారని,ప్రతిఇంటికిమంచి జరిగితేనే ఆశీర్వదించాలంటూ ముఖ్య మంత్రి జగనన్న ప్రజలకు పిలుపునిస్తున్నారని ఆదివారం జరిగినటువంటి పత్రికా సమావేశంలో యువజన విభాగం అధ్యక్షులు జస్వంత్ రెడ్డి టిడిపి నేత విమర్శలకు సమాధానం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ ఫ్యామిలీ ని విమర్శించే స్థాయి నీకు నీకు లేదని, విమర్శించటపుడు ఎవరి స్థాయి ఏంటి అన్నది ఒకసారి గుర్తుకు పెట్టుకో లేకుంటే నీకు బయట ఎక్కడ కనిపిస్తే అక్కడ నీకు వైస్సార్సీపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని, మున్సిపాలిటీ లో నువు కానీ మీ నాయకులు కానీ ఒక వార్డ్ కూడా గెలవలేరని,అభివృద్ధి మన రాష్ట్ర మంతా జరిగింది అది ప్రజలకు తెలుసు మీ నాయకుడు మాదిరి మా నాయకుడు అబద్దాల హామీలు ఇవ్వలేదని ఇచ్చిన హామీలో అని పూర్తి చేశారని,కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలకు విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడు అని నువు అన్నావ్ కదా కులాల పేరుతో చిచ్చు పెటింది మీ తెలుగు దేశం నాయకులు కులాల అతీతంగా అని కులాల వారికీ పదవులు ఇచ్చి వారిని మినిస్టర్ చేసినా ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికేదక్కుతుందని,మన అక్కచెల్లెమ్మ లకు బాగుండాలని వాళ్లకు మేలు జరిగింది ఈ ప్రభుత్వంలోనేఈ ప్రభు త్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు గర్వాంగా చెప్పుకున్నారు. మహాశక్తి: 18 ఏళ్ల పైబడిన మహిళలకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు.'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30వేలు మీరు ఇష్టం అని చెప్తున్నారు ఆల్రెడీ జగన్ అన్న ప్రభుత్వం అమ్మవడి పథకం ద్వారా ఇస్తుంది మీరు కొత్తగా పేరు మార్చిన ఇవ్వాల్సిన అవసరం లేదు యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా అని మీ నాయకుడి అన్నాడు 2014లో టీడీపీ అధికార లోకి రావాలని మీరు నిరుద్యోగ్య వృత్తి అని పేరుతో నెలకు 2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు మరి ఆ హామీ ఏమైంది ఒకరికి అన్న ఇచ్చారా మళ్ళీ ఇపుడు ప్రజలను మోసం చేయాలనీ చూస్తా ఎలా అది ప్రజలు ఇంకా మర్చిపోలేదు, ఈ పథకాల ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాల లో ఒక్కో కుటుంబానికి 7 లక్షలు లబ్ధి పొందారని,బీసీలకు ఇచ్చి న వాగ్దానాలలో బీసీ కమీషన్, సబ్ ప్లాన్, నామినేటెడ్ పోస్టులలో 50 శాతం , అన్ని కులాలకు కార్పొరేషన్లు, బీసీ ఉప వర్గీకరణ, ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు కోట్లు ఖర్చు చేయడం జగన్ అన్న ప్రభుత్వం లో జరిగిందని, విధార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వం చెల్లిస్తోందని,- వైస్సార్ వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 10000 వేల రూపాయలు డైరెక్ట్ గా వారి ఖాతాకే జమ అవుతుందని, పెన్షన్ పెంచు కుంటూ 3000 వేల రూపాయలు ఈ రోజు ఉదయాన్నా నేరుగా వాలా ఇంటికి వెళ్లి వాంల్టర్ ద్వారా అందిస్తున్నా మని,-108.104 అంబులెన్సు లు ఈ రోజు ఎక్కడ చుసిన మన రాష్ట్ర లో తిరుగుతున్నాయి. ఆరోగ్య శ్రీ ద్వారా కొని వేల కుటుంబాలు ఈ రోజు సంతోషం గా ఉన్నాయి. ఉచిత వైద్యం అందరికి వర్తిస్తుంది.- పులివెందుల లో కొని వేల కోట్లు ఖర్చు పేటి చేసిన అభివృద్ధి పనులు మెడికల్ కాలేజీ ,నూతన బస్టాండ్, రానితోపు, రంగనాయక స్వామి టెంపుల్,సీసీ రోడ్స్,వాటర్ లైన్,మినీ సెక్రటరియేట్, నూతనమున్సిపల్ ఆఫీస్,లాయ పురం బ్రిడ్జి,ఫిష్ హబ్,అని వార్డ్ లో రోడ్స్,మార్కెట్ యార్డ్ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి వీటన్నింటినీ అభివృద్ధి కాక ఏమంటారు మీకే తెలియాలని, మీ నాయకుడి సొంత ఊరిలో ఒక బస్టాండ్ కటని వాడు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు2024 ఎన్నికల్లో ఎవరి స్థాయి ఏంటో ప్రజలు నిర్ణయిస్తారని,మీ అబద్ధపు హామీలు ప్రజలునమ్మరని,జగన్‌అన్నప్రభుత్వం మళ్ళీ రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో 2024 ప్రతి ఒకరు జగన్ అన్న చేసిన అభివృద్ధి పనులను ప్రజల దగరికి తీసుకెళ్లి భారీ మెజారితో విజయం సాధిస్తామన్నారు.

# ప్రతి ఒక్కరూ ఉన్నతస్థానంలో ఉండాలి

## తోగట వీర క్షత్రియ కుల గురువు జ్ఞానంద గిరి స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కుల గురువు జ్ఞానంద గిరి స్వామి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** తోగట కులానికి చెందిన ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తోగట వీర క్షత్రియ కుల గురువు జ్ఞానంద గిరి స్వామి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మైలవరం మండల పరిధిలోని వేపరాల గ్రామం లో గల జి. వి. సుబ్బయ్య కల్యాణ మండపం నందు తోగట కులానికి చెందిన చక్కటి ప్రతిభ కనబరచిన 100 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున శ్రీమద్ అహోబిలం అన్నదానం సత్రం వారు నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కులానికి చెందిన వారు కూడా ఉన్నత స్థాన్నలలో వున్నారని, ఇక్కడ కు వచ్చిన ప్రతి విద్యార్థి కూడా ఉన్నత స్థాన్నలలో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమద్ అహోబిలం అన్నదానం కమిటీ అధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా మన పిల్లలకు ఆర్థిక సహాయం అందచేస్తున్నామని తెలిపారు. చదువు కునే ఆసక్తి వున్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి మమ్మల్ని సంప్రదించండి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా 100 మందికి ప్రోత్సాహకాలు కుల గురువు అంద జేశారు. ఈ సమావేశం లో జమ్మలమడుగు శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు గంజికుంట తిరుమదాస్, బడిగింజల చంద్రమౌళి కమిటీ సభ్యులు, వేపరాల ఎమ్.పి.టి.సి. కుమార్, సర్పంచ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన తొగుటవీర క్షత్రియులు

# ఆటో డ్రైవర్లకు భవిష్యత్తుకు భరోసా ఎవరు..?

## - ఆటో యూనియన్ నాయకులు సూటిప్రశ్న



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్ల భవిష్యత్తుకు భరోసా ఎవరంటూ ఆటో యూనియన్ నాయకులు ప్రభుత్వం,ప్రభుత్వ పెద్దలను సూటిగా ప్రశ్నించారు. ఆదివారం మదనపల్లి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏపీలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం అమలు చేయవద్దంటూ ఆటో యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ కార్యదర్శి ఎస్.రెడ్డి బాషా మాట్లాడుతూ తాము లక్షలాది రూపాయలు వెచ్చించి ఫైనాన్స్ కింద ఆటోలు కొనుగోలు చేశామన్నారు.ప్రతినెల రూ.10 వేల చొప్పున కంతులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం నెల అంతా ఆటోలు నడిపి అటు కుటుంబాన్ని,ఇటు ఫైనాన్స్ ను నెట్టుకొస్తున్నా మన్నారు.అయితే ఇప్పుడు అధికారం కోసం ఒక పార్టీ,మరోసారి గెలిచేందుకు మరో పార్టీ పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాన్ని తీసుకొచ్చేందుకు పావులు కలుపుతు న్నాయన్నారు. ప్రస్తుతం డీజిల్,పెట్రోల్ ధరలతో పాటు ట్యాక్సులు అమాంతంపెరిగిపోయాయని,ఇప్పుడు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం తీసుకొస్తే మూలిగే నక్క మీద తాటిపండు పండు చందంగా ఆటో డ్రైవర్ల పరిస్థితి తయారవుతుందన్నారు. తాము నెలసరి కంతులు చెల్లించకపోతే ఫైనాన్స్ కంపెనీ వారు ఆటోలను జప్తు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.ఒక వేళ సంక్రాంతి తర్వాత ఈ పథకం అమలు చేస్తే ఆటో డ్రైవర్లకు ఆత్మహత్యలే శరణమ్యని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు అండగా నిలిచే రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ నిరసనలో ఆటో యూనియన్ ప్రెసిడెం ట్ శ్రీరాములు,కార్యదర్శి రెడ్డి బాషా,వైస్ ప్రెసి డెంట్ ఎస్.గంగలప్ప, సెక్రటరీ రెడ్డెప్ప,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా,బి.రెడ్డప్ప,సహదేవ, శ్రీరా ములు ,కుమార్, రోషన్, మౌలా, శివ, వెంకటేష్, షావల్లి, ఆజాద్, భరత్,జహదుద్దీన్,ఖాజా మహమ్మద్, జాఫర్, హరీష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ రంగంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారు నిర్వహించిన నాలుగు మండలాలకు జవహర్ నవోదయ మోడల్ టాలెంట్ టెస్ట్‌లో తెలుగు మీడియం విభాగంలో ప్రభుత్వ పాఠశాల కాశినాయన మండలం మూలపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థి షేక్ ఇనియాజ్ ప్రథమ స్థానం అలాగే పిట్టుగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థి మహేంద్ర కూడా ప్రథమ స్థానం సంపాదించారు వీరికి ధర్మస్థలం రావడం వల్ల వారి యొక్క గురువులు చంద్రశేఖర్ భవాని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన పోరుమామిళ్ల కలసపాడు బి కోడూర్ మండల విద్యాశాఖ అధికారులు మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు మండల నాయకులు పాల్గొన్నారు

# పులివెందుల రాజకీయాలపై వేలూరుతో చర్చించిన బ్రదర్ అనిల్



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ షర్మిల రాకతో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలే రోజురోజుకు మార్పు చెందుతూ వస్తు న్నాయి. మరి కొద్ది రోజులలోకాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్‌అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టినట్లు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో పులి వెందుల రాజ కీయాలపై కూడా ఆసక్తికర చర్చ జరుగుతూఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గ కావడం అందులోనూ తన సొంతసోదరికాంగ్రెస్‌పార్టీలోచేరడంతోపులివెందులరాజకీయాలు కూడార సవత్తరంగా సాగుతూ ఉన్నాయని చెప్పు కోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డితో బ్రదర్ అనిల్ పులి వెందుల రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చి ంచారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలాబలాల గురించి నాయకులకు సంబంధించిన వివరాల గురించి వేలూరుశ్రీనివాసరెడ్డిని బ్రదర్‌అనిల్‌అడిగి తెలుసుకు న్నారు. వై ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ రావడంతో కడపజిల్లాలకాంగ్రెస్‌పార్టీలో ఎవరెవరు చేరుతారు ఎవరిని ఆహ్వానించాలి అన్న విషయాలపై కూడా చర్చజరిగినట్లు వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌ని కలిసిన శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,మదనపల్లి సీనియర్ నాయకులు హరిప్రసాద్ మదనపల్లి జనసేన యువ నాయకులు శ్రీరామ హరిహరన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గ రాజకీయ విషయాలు మరియు జనసేన - టిడిపి ఉమ్మడి కార్యాచరణపై చర్చించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయి నుండి సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు.ఈ మూడు నెలలు కష్టపడి పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజార్టీతోగెలిపించుకోవాలని తెలిపారన్నారు.ఇప్పటివరకు నియోజక వర్గంలో తాము నిర్వహించిన కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.



## వైకాపా నుండి తెదేపాలోకి
## పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం పోకల వెంకటసుబ్బారెడ్డి,అనుచారవర్గం వైకాపా నుండి తెదేపాలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక మైదుకూరు నియోజవర్గం కాజీపేట మండలం సి.కొత్తపేట గ్రామానికి చెందినపోకలవెంకట సుబ్బారెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి,వెంకటరెడ్డి,వోకమోళ్ళ వెంకట రామిరెడ్డి, బుజ్జిరెడ్డి వారి అనుచర వర్గం సుమారు 60 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపాలో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీలో చేరిన పోకల వెంకట సుబ్బారెడ్డివారి అనుచర వర్గానికి అన్నివిధాల సముచిత స్థానం ఇస్తానని అందరితో కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని కోరడమైనది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి. లక్ష్మీరెడ్డి తో పాటు సీనియర్ నాయకులు కార్య కర్తలు భారీగా పాల్గొన్నారు.సి కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో తెదేపా పార్టీ జండా ఆవిష్కరించడం జరిగినది.తదుపరివేదికవరకు,నాయకులు, కార్య కర్తలు,తెదేపా శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## సహజ వ్యవసాయం సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన...

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోండి – టిడిపి నాయకులు, పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర...

**పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్ :** రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలనుసద్వినియోగంచేసుకోవాలని తెలుగు దేశం పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర పేర్కొన్నారు. ఆదివారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని మదుమూరు వద్ద ఉన్న కొండ ఫామ్స్ ఆవరణంలో తంబళ్లపల్లె నియోజకవర్గం లోనివేలసంఖ్య లో రైతులతో సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయంపై నిపుణులచే రైతులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర మాట్లాడుతూ రైతులు అధునాతన వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు.దేశానికి రైతు వెన్నెముక, రైతులు నష్ట పోకుండా చూడటమే నా ప్రధాన లక్ష్యం అన్నారు.రైతులు ఏ పంట వేసినా కూడా నష్టపోతున్న తరుణంలో రైతులు నష్టపోకుండా సాంకేతికవ్యవసాయం కొత్త పంటల గురించి ప్రముఖ వ్యవసాయ నిపుణులను ఆహ్వానించి రైతులకు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నిపుణులు రైతులకు పలు సూచనలను సలహాలు ఇచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేపైపరోక్షవిమర్శలు చేశారు. ఏరోజు కూడా రైతుల పక్షాన నిలబడి మాట్లాడింది లేదంటూ రైతులకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చలేదని ఎద్దేవాచేశారు.రాజంపేటపార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారని ఈ సమావేశంలో నేను పాల్గొనడం చాలా శుభ పరిమణామం అంటూ భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉపాధి హామీ తో అనుసంధానం చేసే ప్రక్రియ గత 15 సంవత్సరాల నుంచి కార్యరూపం దాల్చలేదని తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే వ్యవసాయానికి ఉపాధి హామీతో అనుసంధానం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, సిరికల్చర్, అధికారులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలపై ప్రభుత్వం కక్షపూరిత ధోరణిని విడనాడాలి

– కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు,సహాయకుల సమస్యలను పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానం దౌర్భాగ్యకరమని కాంగ్రెస్ మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆరోపించారు.ఆదివారం అంగన్వాడీలు చేపట్టిన 27వ రోజు నిరవధిక సమ్మె లో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు దిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చాలీచాలని జీతాలతో వారి బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. వారికి గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం నెలకు రూ.15 వేలు నుండి రూ.20 వేలు ఇవ్వాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలను మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతోందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులపై ప్రయోగించే ఎస్మాను కార్మికులపైన కూడా అమలు చేయడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ నిరంకుశ వైఖరికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు.సమ్మె చేస్తున్న కాలానికి ప్రభుత్వం జీతాలను కోసేయడం దుర్మార్గమని రానున్న ఎన్నికల్లో ఇందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.సమ్మెలో భాగంగా తమ నిరసనను సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలపడానికి అక్క చెల్లెమ్మలు వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేసి రూరల్ పోలీసు స్టేషనుకు తరలించిన సమయంలోను కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి మద్దతునిచ్చిందని గుర్తు చేశారు. అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలోఅన్నమయ్యజిల్లాప్రధాన కార్యదర్శి వి.వెంకట రమణ, కార్యదర్శి ఎల్.చలపతి,రాష్ట్రమైనారిటీఉపాధ్యక్షులుడాఎస్.కె.బాషా,మదనపల్లి రూరల్ మండలఅధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,ఖాసీం,మహబూబ్ పీర్,ఎస్. ఎం.రఫీ, శరత్ కుమార్ రెడ్డీ,సమీర్,రవి,రమణ,సోను అండ్ టీమ్, పాలేటి, నాగరాజు ,బయ్యారెడ్డి,మహమ్మద్,అమీర్‌జాన్,ఈశ్వరమ్మఏపీ అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్‌నాయకురాళ్లు మధుర వాణి, గంగాదేవీ, విజయ, భాగ్యమ్మ,సుజనా,గీతా,లక్ష్మీదేవీఅంగన్వాడీ కార్యకర్తలు ,హెల్పర్లులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**కడప మేజర్ న్యూస్ :** పేదల ఆకలి తీర్చడమే మా ట్రస్ట్ యొక్క లక్ష్యమని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, తిరుపతి జిల్లా పాకాల మండలం బండారుపల్లిలో నివసించే 20 పేద కుటుంబాలకు, కడప జిల్లా వల్లూరు మండలం బీచ్ వారి పల్లి కి చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిత్యవస సరుకులు అందించారు, ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నిత్యవసర వస్తువులు అందుకున్న ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, శ్రీరామ స్వరాజ్య భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, ఏపీజీబీ గ్రామీణ బ్యాంక్ సురేష్, ఆ గ్రామ పెద్ద,దినగం మూర్తి, సుబ్బలమ్మ, కన్నయ్య,సింగల్ రాయుడు,శ్రీనివాసుల రెడ్డి, సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆకలి తీర్చాలి అనే ఒక సంకల్పంతో సంక్రాంతి పండగ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరు సంతోషంగా గడపాలి అన్నదే మా ట్రస్ట్ యొక్క లక్ష్యం అని అన్నారు, అందరికీ నిత్యవసర సరుకులు పంచి సంక్రాంతిశుభాకాంక్షలుతెలిపారు, ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,ట్రస్ట్ సభ్యులు అమర్నాథరెడ్డి, సునీల్ రెడ్డి, గంగ ప్రసాద్ రెడ్డి, గంగ ప్రసాద్, నాగేంద్ర, మల్ల గంగా ప్రసాద్, నాగేంద్ర లు పాల్గొన్నారు.



# ఘనంగా ఎనర్జీ అసోసియేషన్ -5 మొదటి వార్షికోత్సవం

– అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో సంబరాలు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ -5 మొదటి వార్షికోత్సవం వేడుకలు ఆదివారం మదనపల్లి పట్టణంలోని ఎస్టియు భవన్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా 4 సంవత్సరాల కాలంలో దాదాపు 130 మంది ఎనర్జీ అసిస్టెంట్లు చనిపోయారని,అప్పుడు మాట్లాడని డిపార్ట్మెంట్ యూనియనులు,ఇప్పుడు మా అసోసియేషన్ ఐక్యతను చూసి,కపట ప్రేమను ఒలకబొస్తున్నాయని విమర్శించారు.గడచిన సంవత్సర కాలంలో ఎనర్జీ అసిస్టెంట్ల తరపున పోరాడిన యూనియన్ ఏదైనా ఉందంటే అది కేవలం అసోసియేషన్ -5 అని స్పష్టం చేశారు.ఎనర్జీ అసిస్టెంట్ల సంక్షేమం కోసం అసోసియేషన్ అలుపెరగని కృషి చేస్తుందని వెల్లడించారు.ఇందులో భాగంగా ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాంబశివ కేక్ కట్ చేసి ఎనర్జీ అసిస్టెంట్లకు మొదటి వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఎలాంటి పరిస్థితులులోనైనా ఎనర్జీఅసిస్టెంట్లకుఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముక్తియార్,శ్రీనివాసులు,సల్మాన్,వేదాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆటో ఢీకొని స్కూటరిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం నిమ్మనపల్లిమండలంలో జరిగింది. ఇందుకు సంబందించి పోలీసుల కథనం మేరకు వివరాలు.. అన్నమయ్య జిల్లా, సుండుపల్లి మండలం, పించాకు చెందిన ముబారక్(45) సొంత పనిమీద బైకులో నిమ్మనపల్లి మండలం అగ్రహారంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. పని ముగించుకుని తిరిగి బైకులో స్వగ్రామానికి వెళుతుండగా, అగ్రహారం వద్ద ఆటో వచ్చి తన బైకును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108లో క్షతగాత్రున్ని చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్స అనంతరం పరిస్థితి ఈ విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు

# కడప జిల్లా పత్రికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుని ఎన్నిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పట్రా కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏకృష్ణమూర్తి లాయర్ ఆధ్వర్యంలో శనివారం నాడు పులివెందుల లోని ఎస్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో కడప జిల్లా పట్రా కుల సంక్షేమసంఘంకమిటీ ఎన్నిక, ఏకగ్రీవంగాజరిగినది, అధ్య క్షుడిగా,కత్యం లక్ష్మీనారాయణ (లక్ష్మయ్య )ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది, కడప జిల్లా కమిటీ ప్రధాన,కార్యదర్శి గాదేవత వెంకటనాగరాజుపులివెందుల ,కోశాధికారిగా కే గుండాలయ్యను. ఉపాధ్యక్షులుగా సి నాగమణి, థర్మల్ జాయింట్ కార్యదర్శిగా కెవి రమన పులివెందుల, ప్రచార కార్యదర్శులుగా, పూజారి పాపిరాజు,పి మాధవ నాయుడు, టి వెంకట నారాయణ, గుజ్జు గంగప్ప నాయుడు, కే జయరాం నాయుడు, కే పుల్లమ నాయుడు,కూనపురి శివ శంకర్ నాయుడు, పెద్దపోతుల పెద్దయ్య, రామసుబ్బయ్య,కార్యవర్గ సభ్యులుగా, సి గంగాధర, కే సన్నోడు, ముచ్చుకోట్ల శ్రీనివాసులు, ముచ్చుకోట్ల చంద్రబాబు నాయుడు,ఒంటికారి ప్రతాప్ నాయుడు,కే ఆంజనేయులు, టి శివకుమార్, టి మహేష్,పి రామ్మోహన్,వి ప్రతాప్,కే శివ ,జిల్లాలోని ప్రముఖ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది.

# కష్టపడి చదివితే బంగారు భవితె

**జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివితే వాళ్ల బంగారు జీవితానికి బాటలు వేసిన వారు అవుతారని పెద్ద అహోబిల క్షేత్ర గురువులు దివ్యజ్ఞా నానంద గిరి స్వాములవారు అన్నారు. ఆదివారం స్థానిక వేపరాలలోని కళ్యాణ మండపంలో తొగట వీర క్షత్రియుల విద్యార్థులకు 85% మార్కులు సాధించిన వృత్తి విద్య కోర్సు విద్యార్థులు వారి చదువుతున్న విద్యార్థులకు 15000 రూపాయలను జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా గురువు దివ్యజ్ఞానానందగిరి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఉన్నత ఆశయంతో ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదవాలని వినయము, విధేయత ,సేవా గుణము తో ఉన్నతమైన జీవితాన్ని భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవాలని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు .వృత్తి విద్యా కోర్సులో మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం అన్నదాన కమిటీ అధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావితర తరాలకు తలమానికమన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ కళ్యాణ మండపం అధ్యక్షులు జీవీ సుబ్బయ్య ‘ అహోబిల కమిటీ ప్రధాన కార్యదర్శి చౌడం వెంకటరమణ కార్యదర్శి



పల్లా శంకర్ నారాయణ కోశాధికారి పల్లా నాగం నాగమయ్య మోరగుడి సర్పంచి చౌడం కొండయ్య వేపరాల సర్పంచి శ్రీదేవి తిరుమల దాసు ధనుంజయ చంద్రమౌళి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రత్యామ్నాయం

– బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు – సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల చేస్తున్న సమ్మెకు ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గత ఐదురోజులుగా మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు అనేక పద్ధతులలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోని నేపథ్యంలో ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మునిసిపల్ కార్మికులు 40 వేల మంది సమ్మెలోకి వెళ్ళారన్నారు.కార్మికులు అడుగుతున్న న్యాయమైన కోర్కెలు పరిష్కరించకుండా కార్మికులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంగన్ వాడిలు,మునిసిపల్ కార్మికులు,సర్వశిక్ష అభియాన్ వాళ్ళు పోరాటంలో ఉన్నారని,అంగనవాడీ వాల్లపైన ఎస్మా ప్రయోగిస్తామనడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.ఇప్పటి వరకు కార్మికుల పొట్ట కొట్టిన ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,జనసేన నాయకులు మైపోర్స్ మహేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో అనేకరకాల హామీలు ఇచ్చారన్నారని



అధికారంలోకి వచ్చాక ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు.కార్మిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించి ఉద్యమాన్ని నీరు కార్చడానికి ప్రయత్నం చేస్తే వారి వెన్నంటే కమ్యూనిస్టులు ఉన్నారని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలని హితవు పలికారు.సమ్మెలు విరమిణ చేయాలంటే కార్మికుల బెదిరింపులు కాదు వారి డిమాండ్లు పరిస్కరంతోనే సమ్మెలు విరమిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి,జై భీమ్ భారత్ కోన భాస్కర్,జనసేన నాయకులు,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో ప్రభుత్వ నిబంధన ఉల్లంగిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి డిమాండ్ చేశారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మానసికంగా ఇబ్బందులు పెడ్డుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు దగ్గరికి వెళ్లి తరగతలను మూసివేయించి విద్యార్థులను బయటకు పంపించారు.విద్యార్థులకు చదువు తప్ప ఆటపాటఅనే పదం ఎక్కడ గాని లేని పరిస్థితులన్నారు.జిల్లా,మండల విద్యాశాఖ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వివరించడం అంటే ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేయడం తప్ప మరొకటి లేదన్నారు. ప్రభుత్వ అధికారులుగా ఉంటూ కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తులుగా మారడం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలు లెక్కచేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఆందోళ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.9వ తేదీ నుండి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతున్నాయని,ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కళాశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.అలా ప్రభుత్వం నిబంధన ఉల్లంగించిన విద్యాసంస్థలపై జరిమానా విధించాలని వారు డిమాండ్ చేశారు.మంగళవారం నుండి ఏ ఒక్క పాఠశాల నడిచిన పదో తరగతి విద్యార్థులకైనా తరగతులు నిర్వహించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అలా లేనిపక్షంలో పాఠశాల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎటువంటి పరిణామాలు జరిగిన విద్యాశాఖ అధికారుల బాధ్యత వహిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.కార్తీక్, ఉపాధ్యక్షుడు రమణ,మదనపల్లి పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణు, గిరీష్, పవన్, కళ్యాణ్, మోహమ్మద్దిన్,హమీద్ బిళ్ళ ,పర్దు,ఇర్ఫాన్, ఫర్హాన్ ,అరిఫ్, సాదిక్,సన్నీ,అహ్మద్,రాజేష్,రాజశేఖర్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ,ప్రజలకు నష్టం చేకూర్చే ఏపీ భూహక్కుల చట్టం జీవో 513 రద్దుకు ఉద్యమించండి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** లీగల్‌గా ప్రజల, రైతుల భూములు, స్థలాలురెవెన్యూ వారి చెప్పుచేతల్లో ఉండే విధంగా రూపొందించిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2023 రద్దు కొరకు రైతు సేవా సమితి ప్రజలకు అవగాహన కల్పించి చట్టం రద్దు కొరకు ఉద్యమిస్తున్న న్యాయవాదులకు మద్దతుగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ ప్రముఖ న్యాయవాది జేకే.చారి అన్నారు. మైదుకూరు లో జరిగిన రైతు సేవా సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలకు లీగల్ గా నష్టం చేకూరే విధంగా ఉందని ల్యాండ్ పై వివాదం వస్తే న్యాయ నిర్ణయం చేసే అధికారం పూర్తిస్థాయిలో రెవెన్యూ వారికే ప్రత్యేక కమిటీకి అప్పచెప్పి లీగల్ గా క్రింది స్థాయి కోర్టుకు వెళ్లే అవకాశం లేకపోతే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే అధికారంలో ఉన్న పార్టీ క్రింది స్థాయి నాయకులు ఆ ప్రత్యేక కమిటీ వారితో మిలాక్తహై ప్రజలను రైతులను వేధింపులకు గురి చేస్తారని ఇటువంటి పరిస్థితుల్లో సామాన్యుడు లీగల్ గా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి లేక నష్టపోయే ప్రమాదం ఉందని కావున ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు, రైతులకు నష్టం చేకూర్చే భూ హక్కుల చట్టం 2023 రద్దు కొరకు ఉద్యమించే న్యాయవాదులతోకలిసిరైతుసేవాసమితి కార్యకర్తలతో పాటు రైతులకు కూడా చట్టం పై అవగాహనకల్పించిఉద్యమంలోభాగస్వాములు ఐవే విధం




గాపయనించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఏవి రమణతోపాటు న్యాయవాది జెకె చారి, రైతు నాయకులు, రామాంజనేయులు, కొండారెడ్డి, కత్తి నాగిరెడ్డి,శ్రీనివాసులుసుబ్రహ్మణ్యం, రామాంజనేయులు, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మకు బోనాలుపెట్టిన అంగన్వాడీలు

**అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ వినూత్న నిరసన - అంగన్వాడిలపై ఎస్మా చట్టం దుర్మార్గపు చర్య - తక్షణం ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలి - సిపిఎం,సిపిఐ నాయకుల డిమాండ్**

**మైదుకూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను అత్యవసర సర్వీస్ కింద చేర్చి వారిపై ఏస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని వెంటనే ఏస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమ్మె 27,వ రోజులో భాగంగా మైదుకూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి లు అంకాలమ్మ కు బోనాలు పెట్టి వినూత్న నిరసన చేపట్టారు.ముందుగా కడప రోడ్డులోని దీక్షా శిబిరం నుండి రాయల్ సర్కిల్ పొట్టి శ్రీరాములు సర్కిల్ మీదుగా అంకాలమ్మ గుడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, ర్యాలీ ముందు భాగాన బోనాలను ఎత్తుకొని బోనాలకుడిమాండ్ అతికించి పేకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.ముఖ్యమంత్రికనీస వేతనాన్ని ,గ్రాడ్యుటి, అమలు జరిపి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి మనసు మార్చాలని అంకాలమ్మను వేడుకున్నారు.ఈ సందర్భంగా జి.శివకుమార్ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్నట్లుండి అంగన్వాడీల సేవలు అత్యవసర సేవలుగా గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని ఆగస్టు నెలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పుడు గానీ సెప్టెంబర్ నెలలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అని చెప్పినప్పుడు గానీ అక్టోబర్ నెలలో సమ్మె కెళ్తామని చెప్పినప్పుడు గానీ నవంబర్ నెలలోసమ్మె నోటీసు ఇచ్చినప్పుడు గానీ గుర్తుకురాని అంగన్వాడి సేవలు ఇప్పుడు గుర్తుకురావడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు.అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులుగా గుర్తించం అని చెప్పిన ప్రభుత్వానికి వీరి పైన ఎస్మా ప్రయోగించే హక్కు ఎక్కడదని వారు దుయ్యబట్టారు,రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ బాటలోనే వెళ్తుందని అందువల్లే ఉద్యమాలను అనిచివేసే నియంతృత్వ ధోరణితో ముందుకెళ్తుందని కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించినట్లు చరిత్రలో లేదని దీన్ని జగన్మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని వారు హెచ్చరించారు, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతుకుందో లేదో అర్థం కావడం లేదని జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని వారు హెచ్చరించారు, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి డిమాండ్లను పరిష్కరిస్తే విధుల్లోకి వెళ్ళటానికి ఎటువంటి అభ్యంతరం లేదని అలా జరగని పక్షంలో ఇటువంటి చట్టాలను ఎన్ని తీసుకువచ్చిన సమ్మె విరమింప చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు,ఏస్మాపేరుతో ఆగమేఘాల




మీద రాత్రికి రాత్రి జీవో నెంబర్ 2 విడుదల చేసిన ప్రభుత్వానికి అంగనవాడిల సమస్య పరిష్కారానికి జీవోలను ఎందుకు విడుదల చేయరని వారన్నారు, సమ్మె అణచి వేయడానికి ప్రభుత్వం అనేక దుశ్చర్యలకు పాల్పడుతుందని ఈ క్రమంలో జరగబోయే సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకొని జీవో నెంబర్ రెండును రద్దు చేసి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, ఏఐటీయూసీ నాయకులు శివరాం, సిఐటియు నాయకులు జహంగీర్భాషబాలరాజు ,సుధాకర్, థామస్ యూనియన్ నాయకురాళ్లు ధనలక్ష్మి,భారతి చెన్నమ్మ,లక్ష్మి, అనురాధ, లతా, రాధా,శ్యామల సాయి లక్ష్మి, రామ తులసి, రమాదేవి, అన్నపూర్ణ, మైదుకూరు,బి.మఠం కాజీపేట మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్న్యూస్ :** ఆదివారం మధ్యాహ్నం రైల్వే కోడూరు పట్టణ అంబేడ్కర్ నగర్ లో మరణించిన పత్రాశివ తండ్రి సుబ్బరామయ్య భౌతిక కాయానికిపూలమాలవేసినివాళులు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, యువనాయకుడు శివారెడ్డి,రాజ గోపాల్ ,శారదమ్మ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ఎలక్ట్రిక్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌లో చేరిక...




**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడులో ఏపీ ఎస్పీడీసీఎల్ డిస్కం కడప జిల్లా మైదుకూరు డివిజన్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ కె బ్రహ్మానందరెడ్డి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిస్కమ్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఈశ్వర య్య ఆధ్వర్యంలో ఆదివారం కలసపాడులో30 మంది చేరారు వారికీ యూనియన్ కండువాలు కప్పి ఆ సభ్యత్వం ఇచ్చియూనియన్‌లోకిసాదరంగాఆహ్వానించారు.సబ్‌స్టేషన్ఆపరేటర్స్ బ్రహ్మానందరెడ్డి, నవీన్,రాఘవ, సుబ్బయ్య, రమేష్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నాగేశ్వరరెడ్డి, గిరి, మహేష్, రవి, రామారావు, శేఖర్, శ్రీనివాసులు, చెలపతి మున్నగువారు చేరారు.

## మధ్యంతర భృతి ప్రకటించాలని: ఏపీటీఎఫ్ డిమాండ్




**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు స్టేట్ కౌన్సిలర్ సురేంద్రనాథ్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ లకు 2023 జులై నుండి వర్తించే విధంగా మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండు చేశారు.12 వ వేతన సవరణ సంఘం కమీషన్ ఏర్పాటు చేసిన ఇంతవరకు బాధ్యతలు చేపట్టలేదు.ఎన్నికలకు ముందే మధ్యంతర భృతి30% ప్రకటించాలి, అని డిమాండు చెయ్యడము జరిగింది. డి ఎ బకాయలు, అరియర్ బకాయలు చెల్లించవలయును.పిఎఫ్‌బకాయిలు, బకాయిలు చెల్లించవలయును. ఉద్యోగుల మీద యాప్ ల భారాన్ని తగ్గించాలి.ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, సత్తార్, బాలజ్యోతి భూపాల్ రెడ్డి సుబ్బయ్య గోపాల్ రెడ్డి సీతారామిరెడ్డి రమణారెడ్డి రామ్మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి, అన్వర్, వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్మా జీ.వో నెంబర్-2ను రద్దు చేయాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12 నుండి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ,ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో 26 రోజుల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తే జీవో నెం-2 తెచ్చి ఎస్మా ప్రయోగించడం దారుణమని ఆ జీవో అంగన్వాడి వర్కర్స్ కార్యకర్తలకు వర్తించదనిసిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ నరసమ్మ జీవో నెంబర్-2 పత్రులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ సమస్యలు వినడానికి కూడా తీరిక లేకుండా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పోయేకాలం దగ్గర పడే అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ జీవో నెంబర్ 2 ను విడుదల చేశారని ఇది చాలా దుర్మార్గపు చర్య అని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌దేశమంతటా కరోనా అనే మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో దేశమంతా లాక్ చేసిన ప్రజలతోనే ఉండి బాలింతలకు శిశువులకు అండగా నిలబడిన అంగన్‌వాడీ వర్కర్ల కంటే బాలింతల మరియు పిల్లల అవసరాల గురించి ఎవరికీ ఎక్కువ అవగాహన ఉందని వారన్నారు. సమ్మెలో ఉన్న అంగన్వాడి కార్మికుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించడానికి బదులుగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి సమ్మెను అణిచివేయటానికి పూనుకోవటం. అధికారం ఉందని కదా అని నియంతృత్వ పోకడకపోతే ప్రజా ఉద్యమాలు మరింత ఎగిసి పడతాయని ఆయన హెచ్చరించారు. ఈ ఎస్మా చట్టం అనేది అంగన్వాడి వర్కర్స్ కి వర్తించదని తెలిపారు ఇది కేవలం ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించిన వారిని మాత్రమే ఉపయో గపడుతుందని ఏ సందర్భంగా గతంలో కూడాజయలలితలాంటిముఖ్యమంత్రులు ఎంతో మంది సమ్మె హక్కును రద్దు చేయాలని ప్రయత్నించారు. సమ్మె చేస్తున్న లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాల నుండి తొలగించి ఆనాటి తమిళనాడు ముఖ్యమంత్రి చేతులు కాల్చుకున్న చరిత్ర మన కళ్ళ ముందు ఉందని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జగన్ ప్రభుత్వం కూడా అంగన్వాడీ కార్మికుల సమ్మె హక్కు పై దాడి చేసి కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా,కార్మికద్రోహిగాచరిత్రలో నిలిచిపోతరాని తెలిపారు. రాష్ట్రంలో అధికారానికి రాక ముందు నేను రాజన్న బిడ్డని రాజన్న రాజ్యం



తెస్తాననిమాట ఇస్తే మాట తప్పను మడమ తిప్పనని గొప్పలు చెప్పుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత కార్మికులకు నేను అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతానని సమాన పనికి సమాన వేతనం ఇస్తానని వాగ్దానాలు ఇచ్చి నేడు ఆ వాగ్దానం అమలు చేయమంటే వారిపై ఎస్మా జీవో నెంబర్ రెండును ప్రయోగించడం చూస్తూ ఉంటే మరోనెలరోజుల్లో జరిగే ఎన్నికలలో గెలుపోటములు చూడకుండానే నన్ను ఇప్పుడే ఓడించండి....నన్ను ఓడించండి... అని ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పకనే చెబుతూ... ఇలా బరితెగించి కార్మికుల సమస్యలు పట్టకుండా ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ ఏఐటియుసి నాయకుడు ఓబులేసు అలాగే అంగన్వాడి వర్కర్ స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని తల్లి బిడ్డకు తీవ్ర గాయాలు





**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** లారీఆటోనుఢీకొన్న సంఘటనలో తల్లి బిడ్డ తీవ్రంగా గాయపడ్డారు. తంబళ్లపల్లిమండలంలో శనివారం సాయంత్రం జరిగిన ఘటనపై ఎస్సై లోకేష్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం రామారావు కాలనీకి చెందిన లక్ష్మీ దేవమ్మ 65, ఆమె కుమారుడు నరసింహులు 45 ఆటోలో సొంత పని మీద గుర్రంకొండ మండలం చెర్లోపల్లి కి వెళ్లారు. అక్కడ పని ముగించు కుని తిరిగి తల్లి బిడ్డ స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా, మార్గ మధ్యంలోని తంబళ్లపల్లి మండలం రెడ్డి కోట వద్ద ఆటోను వెనకనుంచి లారీ ఢీకొనడంతో తల్లి బిడ్డ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనములు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికితరలించారు.ప్రథమచికిత్సఅనంతరం ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతికి వెళ్లాలని సూచించడంతో కుటుంబీకులు వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపైకేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపారు.

# యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపాలి

## వర్గాలన్నీ ఏకమై నాయకులు ఐక్యత - క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్



**సిద్దవటం మేజర్ న్యూస్ :** యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటం దిగువపేటలో ఆదివారం సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభను కనపరచడం అభినందనీయమన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. అంతకముందు పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ, బ్యాండ్ వాయిద్యాల మధ్య పూల వర్షం కురిపిస్తూ దారి పొడవునా జగన్ మోహన్ రాజు కు యువత, నాయకులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ పార్టీలో వర్గాలకు అతీతంగా నాయకులు పాల్గొనడంతో పార్టీలో నాయకుల మధ్య ఐక్యత వెల్లువెరిసింది. ఈ కార్యక్రమంలో టిడిపి సిద్దవటం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథరామ నాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణనాయుడు,మండల యువ నాయకులు రాజా నాయుడు, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య, మాజీ జెడ్పిటిసి లక్ష్మీదేవి, మాజీ మహిళా అధ్యక్షురాలు సువార్తమ్మ, పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి నాగమునిరెడ్డి, మాజీ సర్పంచ్ శీను యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్రసాద్, టోర్నమెంట్ ఆర్గనైజర్ పవన్ కుమార్, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎస్మా కాపీలు దగ్ధం చేసిన అంగన్వాడీ కార్యకర్తలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 27వ రోజు ఆదివారం అంగన్వాడీలు ఎస్మా కాపీలు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలు 27 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదని ప్రజాపాలన కొనసాగిస్తా ఉందా లేక నిరంకుశ పాలన అవలంబిస్తున్నదని స్పష్టంగా కనబడుతుంది బాలింతలు గర్భవతులు చిన్నపిల్లలు అంగన్వాడీల సమ్మెతో ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు వారు అడుగుతున్న న్యాయమైన 26 వేల వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ రిటర్మెంట్ మినిస్టర్ 5 లక్షలు ఫేస్ యాప్ రద్దు చేయాలని వారు తదితర డిమాండ్లకై శాంతియుతంగా సమ్మెను ప్రభుత్వము వారితో చర్చించి విరమింప చేయాల్సింది పోయి పంతానికి పోతున్నది ఇదే పరిస్థితి కొనసాగితే మార్చిలో నిన్ను కూడా ఇంటికి సాగనంతామని హెచ్చరించారు కావున వెంటనే మాకు సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో వెనుకడుగు వేసే సమస్య లేదని నేటి నుంచి రిలే దీక్షలు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఏఐటిసి నాయకులు విజయ మంజుల అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి రాజీ సువార్తమ్మ నాగలక్ష్మి పద్మ కృష్ణవేణి లక్ష్మీదేవి నిర్మల శివమ్మ గురుదేవి మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చాలా దుర్మార్గమైన చర్య

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని జీవో నెంబర్ 2 ప్రయోగించడం చాలా దుర్మార్గమైన చర్య అని ఓబులవారిపల్లి మండలం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండించారు. ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకొని 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మండల కార్యదర్శి నాగి పోగు పెంచలయ్య, భావన నిర్మాణ శాఖ మండల కార్యదర్శి చెన్నకేశవులు డిమాండ్ చేస్తున్నారు.



# పార్థివ దేహానికి నివాళులర్పించిన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గంలో మల్లెం హేమంత్ కుమార్ వారి నాన్నమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆమె భౌతికయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ తో పాటు తెలుగు యువత రాష్ట్ర నాయకులు బొక్కసం సునీల్ , సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, హరి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దోబీ ఘాట్ ప్రారంభించిన వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ లో గల రజక సోదరులకు ఆర్టీపిపి కి పోయే దారిలో పెన్నా నది ఒడ్డున 20 లక్షల రూపాయలతో నిర్మించిన దోబీ ఘాట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భారతి, హౌసింగ్ సొసైటీ బ్యాంకు చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గుర్నాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ శేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్,అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో అంగన్వాడీ కార్యకర్తలు నెల రోజుల పాటుగా ధర్నా చేస్తుంటే ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. వారి సమస్యలు పరిష్కరించకుండా, వారి మీద ఎస్మా ప్రయోగించి, వారిని ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. జగన్ పాదయాత్రలో



ప్రజలకు ఎన్నో మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, అప్పుడు ఇచిన హామీలు ఇప్పుడు ఏమి పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కూడా జీతాలు పెంచుటము అని చెప్పి, వారి మీద ఎస్మా ఉపయోగించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారుషటిడిపి అధికారంలోకి రాగానే జీతాలు పెంచుతామని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాటలు మాత్రమే నెరవేర్చమని అడుగుతున్నారే కానీ మరొకటి కాదన్నారు. మున్సిపాలిటీ వాళ్ళు చేసే పని చాలా గొప్పదని, వారికి ఎంత జీతం ఇచిన తక్కువే అని, అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించాలి అని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు, మున్సిపల్ కార్యకర్తలకు న్యాయం చేయాలి కోరారు.

# జిల్లా ఎస్టియు ఉపాధ్యక్షుడుగా అమరనాథరెడ్డి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని నాయన చెరువు పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అమరనాథరెడ్డి కి జిల్లా ఎస్టియు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లిలో ఆదివారం జరిగిన ఎస్టియు జిల్లా వర్షిక కౌన్సిల్ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గా అమరనాథరెడ్డి ఎన్నిక చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న ఎస్టియుసంఘంనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టియు ముందంజలో ఉందని,ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ బదిలీలు, పదోన్న తులు సాపిగా జరిగేందుకు కృషి చేస్తానని అన్నారు. అయన ఎంపిక పట్ల ములకల చెరువు ఎస్టియు నాయకులు సుబ్బారాయప్ప, నౌషాద్, ఉమ శంకర్రెడ్డి, రామాంజులు, గోపినాథ్, గంగాద్రి, రాజారెడ్డి, శ్రీనివాసులు, ఉమ్మడి రమణ,రహంతుల్లా,కట్ట రవనప్ప,కృష్ణారెడ్డి, ప్రభాకరరెడ్డి,భాస్కర్ రెడ్డి, సోముశేఖర్ రెడ్డి,పూల సుధాకర్, రఘునాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి ,రామ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# పలువురికి నివాళులర్పించిన టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాయచోటి నియోజకవర్గం,సంబేపల్లి మండలం,శెట్టిపల్లి గ్రామం, యర్రమోరంపల్లె కు చెందిన( ఏనుగొండ వెంకటరమ నాయుడు కుమారుడు మరియు ముని కుమార్ నాయుడు తమ్ముడు గారైన) ఏనుగొండ బద్రీ నాయుడు పార్థివదేహానికి నివాళులర్పించిన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ,వారి స్వగృహమునుకు విచ్చేసి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలోగురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు(గుట్టబాబు), మన్నేరు రామాంజనేయులు, మోటకట్ల వెంకటరమణ నాయుడు, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి , గొందిపల్లి సురేందర్ నాయుడు, గురిగింజ కుంట శ్రీనివాసులు నాయుడు, బడిశెట్టి రవి, కదిరప్ప నాయుడు, వెంకటరమనాయుడు, కదిరి నరసింహనాయుడు, బండ కింద మనోహర, దేరంగుల రెడ్డయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు .అదేవిధంగా రాయచోటి పట్టణం కొత్తపేటపాలకొండరాయుడువీధిలో నూనె సుబ్రమ్మమరణించినవిషయంతెలిసిటీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు



# పండుగ వాతావరణంలో తొగటవీర క్షత్రియుల వనభోజన మహోత్సవం

## – మదనపల్లె పట్టణంలో భారీ బైక్ ర్యాలీ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తొగటవీర క్షత్రియుల వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం అంగళ్లు వద్ద గల మల్లయ్య కొండపై పండుగ వాతావరణంలోజరిగింది. అంతకుముందు మదనపల్లి పట్టణంలో చౌడేశ్వరి యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు నేతృత్వంలో మూడు వేల మందితో మదనపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. అనంతరం మల్లయ్యకొండకు చేరు కుని తొగట వీర క్షత్రియ కుల బాంధవులు ఉల్లాసం గా వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ఐక్యమత్యంతోనే తొగటవీర క్షత్రియులు రాజ్యాధి కారం దిశగా అడుగులు వేయవచ్చునన్నారు. రాజకీయాల కతీతంగా తొగటవీర క్షత్రియులు ఐకమత్యంగా ముందుకుసాగడంస్ఫూర్తినిచ్చింద న్నారు. తొగటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో గణనీయ మైన ప్రగతి సాధించాలని ఆయన ఆకాంక్షిం చారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లా డుతూ వన భోజనం కార్యక్రమంతో తొగటవీర క్షత్రియుల ఐక్యతను చాటడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత గొప్పగా వనభోజనం కార్యక్రమాలు ఏర్పాటు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక,క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన వారికి బహు మతులు ప్రధానం చేశారు. వనభోజన మహోత్సవ కార్యక్రమంతో మల్లయ్య కొండలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు రామచంద్ర,మోడెం వెంకటరమణ,బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, జి.ప్రభాకర్, ఆర్.లోకేష్,రామిశెట్టి రత్న మయ్య,గౌరవ ఉపాధ్య క్షులు పురాణం చంద్ర శేఖర్,మోడెం సిద్దప్ప,కౌన్సిలర్ ఎం.వి. రమణ, భువనేశ్వరి సత్య,తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్, భోజనపు వెంక టనారాయణ, ఉప్పుశ్రీనివాసులు, కే.వి.నాగరాజ, నీలకంఠ, వెంకటేష్,నార్నవరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థాయిని మరచి మాటలు తగవు..వళ్ళు దగ్గర పెట్టుకో బాబు..

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా బాబు -మేడా విజయ్ శేఖర్ రెడ్డికి ఉప మండలాధ్యక్షులు సవాల్

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి ని విమర్శించే స్థాయి విజయ్ శేఖర్ రెడ్డి (బాబు)కు లేదని స్థాయిని మరచి మాటలు తగవు..వళ్ళ దగ్గర పెట్టుకోని మాట్లాడాలని సిద్దవటం ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. మండలంలోని మాచుపల్లి గ్రామంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. సుండుపల్లెలో చేసిన అవినీతి, ఎస్సీ కులానికి చెందిన లక్ష్మీదేవి చెట్లు నరికి కంచెనంత దొబ్బిచ్చి భూమిని ఆక్రమిం చాలని చూస్తే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు పెట్టి మొదటి ముద్దాయి శేఖర్ రెడ్డి అన్నారు. అలాగే అగ్రహారం గుట్టను తవ్విచ్చి మొత్తం ప్లాట్ వేసి అమ్ముకున్నాడని, ఇస్మాయిల్ చెల్లెళ్ల భూములను ఎస్సీలను అడ్డం పెట్టి వారి మీద దౌర్జన్యం చేసి



ప్లాట్ లాక్కున్నాడని తప్పుడు డిఫారాలు సృష్టించి కోర్టులో ఒక ఆర్డర్ తెచ్చి అందరి ప్లాట్లు లాక్కొని అమ్ముకున్నాడని విమర్శించారు. ఆరెమ్మ గుడి దగ్గర ముస్లిం అక్క తమ్ముళ్ల మధ్య మధ్యస్థం చేస్తానని భూములు లాక్కొని వారిద్దరికీ మోసగించి మొత్తం అమ్ముకున్నాడని ఆరోపించారు. నువ్వు చేసిన అక్రమాలను ఎమ్మెల్యే తెలుసుకొనే ఇతన్ని దూరం పెట్టాడన్నారు. వ్యాపారం చేస్తున్న పెద్ద నాయకుల దగ్గర కోట్ల రూపాయలు డబ్బులు వసూలు చేసుకుని వాళ్లను ఇబ్బంది పెట్టి పార్టీకి దూరం చేశాడన్నారు. ఇతని వలన సుండుపల్లెలో వైఎస్ఆర్సిపినాయకులు,కార్యకర్తలు సహకరిం చలేని పరిస్థితి కల్పించాడన్నారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిన ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదని, వాళ్లు లేకపోతే నీ భవిష్యత్ ఏమిటని ప్రశ్నించారు. నీ మాదిరి వెన్నుపోటుపొడిచేవ్యక్తిఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి కాదని నమ్మితే ప్రాణాలు ఇచ్చే వ్యక్తులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, నిమ్మకాయల ఉమా మహేశ్వర రెడ్డి, మేకలచంద్ర ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ పేరుతో సామాజిక కార్యక్రమాలు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



**కడప మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరామారావు( జూనియర్ ఎన్టీఆర్) 2024 నూతన క్యాలెండర్ను కడప నగరంలోని శ్రీ లలితా పరమేశ్వరి దేవస్థానం నందు యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం ఆవిష్కరించారు., అంతకు ముందు వారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానుల సమక్షంలో నూతన సంవత్సర (2024) ఎన్టీఆర్ కేలండర్లు ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ అభిమాన నటుడు నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) కు సంబంధించిన క్యాలెండర్లను ప్రతి సంవత్సరం ప్రింటింగ్ చేయించి అభిమానులకు వర్తకులకు, ప్రజలకు పంచిపెట్టడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా ఎన్టీఆర్ అభిమానులచే సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, తమకు తోచిన విధంగా సహాయ సహకా రాలు అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో హరి, సాయి, గౌస్,సునీల్, రామకృష, శివ, శ్రీను, విక్రమ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు..